విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారథ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

99492 22450

ప్రభాత సూర్య

www.suryaa.news



ప్రభాత సూర్య

PRABHATA SURYA

తెలుగు దిన పత్రిక

www.suryaa.news

హైదరాబాద్

1-3-2026

వెల: రూ.5/-

పేజీలు: 8

సంపుటి: 01

సంచిక: 211

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




# ఏప్రిల్ 2 నుంచి పెద్ద ఎత్తున గ్రామసభలు

### సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరణ

### అభివృద్ధిపై ప్రజలకు అవగాహన

### డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు

**హైదరాబాద్,( ప్రభాత సూర్య):** ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రజా పాలన -ప్రజా ప్రణాళిక

2లో

# కోమటిరెడ్డి రెడ్ బుక్!

## కాంగ్రెస్ లో కలెక్షన్ వీరుల పేర్లు రాసుకున్న రాజగోపాల్ రెడ్డి

### తన వెంట పార్టీ మారేందుకు చాలామంది డబ్బులు డిమాండ్

### తీరా ఇచ్చాక ప్రత్యర్థులతో చేతులు కలిపి నష్టం

### అటువంటి వారికి నామినేటెడ్ పదవుల్లో నో ఛాన్స్

### మునుగోడులో నయా రాజకీయం

రెడ్ బుక్.. ఏపీలో ప్రధానంగా వినిపించే పేరు ఇది. కానీ ఇప్పుడు తెలంగాణలో సైతం అది వినిపిస్తోంది. అలాగని రాజకీయ ప్రత్యర్థుల కోసం కాదు అది. సొంత పార్టీలో ఉంటూ.. సొంత పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి దగ్గర డబ్బులు తీసుకుంటూ.. పనిచేయకుండా.. ఇచ్చిన డబ్బులు పంచకుండా.. ప్రత్యర్థులతో చేతులు కలిపిన వారి పేర్లు రాసుకున్నారు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.



**హైదరాబాద్,( ప్రభాత సూర్య):**అటువంటి వారికి ఇప్పుడు చుక్కలు చూపిస్తున్నారు. నామినేటెడ్ పదవులు ఇవ్వకుండా... అదేమని అడిగిన వారికి.. ఇదిగో మీరు తీసుకున్న నగదు జాబితా.. ఇదిగో మీరు ప్రత్యర్ధులతో చేసుకున్న ఒప్పందం అంటూ బయట పెట్టేసరికి షాక్ తింటున్నారు. అమ్మో రెడ్ బుక్ అంటూ



# కేరళలో రాహుల్ ఉధృత ప్రచారం

## ఎల్‌డిఎఫ్‌తో బిజెపి కుమ్మక్కు

### అందుకే శబరిమల ఘటనపై మాట్లాడడం లేదు

### మరోమారు విమర్శలు గుప్పించిన కాంగ్రెస్ నేత

**తిరువనంతపురం( ప్రభాత సూర్య):** కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో రాహుల్ ప్రచారం ఉధృతం చేశారు.

2,3లో



# బెంగాలీలను బిజెపి అవమానం చేస్తోంది

### నా ముఖం చూసి మాత్రమే ఓటేయండి

### సెంటిమెంట్ మాటలతో మమత ప్రచారం

**కోల్‌కతా,( ప్రభాత సూర్య):** భారతీయ జనతా పార్టీ పై పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి



# అసెంబ్లీలో సమస్యలు చర్చకు రాకుండా చేశారు

### కేరళ ప్రచారం కోసం 30ననే అసెంబ్లీ వాయిదా

### కాళేశ్వరంపై కేంద్రమంత్రి వ్యాఖ్యలు సరికావు

### మీడియా సమావేశంలో బిఆర్ఎస్ నేత హరీష్ రావు

**హైదరాబాద్,( ప్రభాత సూర్య):** ప్రజా సమస్యలు చర్చకు రాకుండా వివిధ కారణాలతో అసెంబ్లీ సమయాన్ని వృధా చేశారని మాజీ మంత్రి, డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్ హరీష్ రావు అన్నారు. అసెంబ్లీని ఇష్టం వచ్చినట్లు నడిపారని.. అసెంబ్లీలో టీ బ్రేక్ అని చెప్పి, ముఖ్యమంత్రి ఢిల్లీ నుండి వస్తున్నాడని ఒకరోజు, కేరళ నుండి వస్తున్నాడని ఒకరోజు.. నాలుగు గంటలు వృధా చేశారన్నారని ఆరోపించారు. మీడియా సమావేశంలో హరీష్ రావు మాట్లాడుతూ.. ఒకరోజు పెండ్లి ఉందని పోతరు, ఒకరోజు ÷నాన్స్ మినిస్టర్ ప్రిపేర్ అవుతున్నాడని అని సభ ఆపేస్తారు. అసలు సభకు వచ్చి ప్రిపేర్ అవుతారా, ప్రిపేర్ అయ్యాక సభకు వస్తారా..? అని హరీష్ రావు ప్రశ్నించారు.

2లో

# గూడెం మహిపాల్ రెడ్డి యూ టర్న్?!

### తిరిగి గులాబీ గూటికి పటాన్ చెరు ఎమ్మెల్యే

- అసెంబ్లీలో మద్దతు తెలిపిన హరీష్ రావు
- తిరిగి పార్టీలో చేర్చుకునేందుకు బిఆర్ఎస్ నాయకత్వం గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్,( ప్రభాత సూర్య):** గూడెం మహిపాల్ రెడ్డి తిరిగి కారు ఎక్కబోతున్నారా? హస్తం పార్టీకి గుడ్ బై చెప్పనున్నారా? ఫిరాయింపు ఎమ్మెల్యేల ఫిర్యాదులు ఆయన పేరును గులాబీ పార్టీ ఎందుకు మినహాయించింది? మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో ఆయన కుటుంబం ఎందుకు మౌనంగా ఉండిపోయింది? తాజాగా అసెంబ్లీ వేదికగా హరీష్ రావు అతనిని ఎందుకు వెనుకేసుకొచ్చారు?

2లో





## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు

### 4వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆదేశాలు

**హైదరాబాద్,( ప్రభాత సూర్య):** బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి సీఐడీ నోటీసులు పంపింది. జనవరి 29వ తేదీన సమ్మక్క సారక్క జాతర దగ్గర జరిగిన గొడవలో కరీంనగర్ కమిషనర్?పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశాడని పోలీసులు కేసు నమోదు చేశారు.

# అమరావతిపై కేంద్రం చట్టం


### దీనిని సగర్వంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి

### వైకాపా దుష్ప్రచారాలను తిప్పికొట్టాలి

### పార్టీ శ్రేణులకు చంద్రబాబు పిలుపు

**అమరావతి,( ప్రభాత సూర్య):** అమరావతిని రాజధానిగా చేస్తూ కేంద్రం చట్టం చేస్తోందని.. దీనిని ప్రజల్లోకి సగర్వంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. మంగళవారం అమరావతిలో టీడీపీ నేతలతో సీఎం చంద్రబాబు టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ.. గత పాలకులు మూడు రాజధానుల పేరుతో.. మూడు ముక్కలాటలు ఆడి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారంటూ వైసీపీ నేతలపై మండిపడ్డారు.

2లో



# హైదరాబాద్‌లో జయలలిత ఇల్లు సీజ్

### ఇంటిపన్ను చెల్లించకపోవడంతో చర్యలు



**హైదరాబాద్,( ప్రభాత సూర్య):** తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, దివంగత జయలలితకు



# శ్రీశైలంలో అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి

### నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఎపి ప్రభుత్వం

### మండిపడ్డ మంత్రి జూపల్లి కృష్ణారావు

**హైదరాబాద్,( ప్రభాత సూర్య):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం నుంచి అక్రమంగా


2లో

# హర్మ్యూజ్‌పై ఇరాన్ పట్టుబిగింపు

### ఇక్కడి న ఉంచే వెళ్లే నౌకలకు టోల్ వసూల్

### ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా రూ.18.90 కోట్ల టోల్

టెహ్రాన్: చమురు రవాణాలో ప్రపంచానికి అత్యంత కీలకమైన హర్మ్యూజ్ జలసంధిపై ఇరాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మార్గంలో ప్రయాణించే నౌకలపై టోల్ వసూలు



# గూడెం మహిపాల్ రెడ్డి యూ టర్న్?!

(మొదటి పేజీ తరువాయి)

ప్రతిపక్ష ఎమ్మెల్యే అని ఎందుకు సంబోధించారు? తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో దీనిపై జోరుగా చర్చ నడుస్తోంది. త్వరలో మహిపాల్ రెడ్డి కారు ఎక్కడం ఖాయమని ప్రచారం జరుగుతోంది. అందుకు తగ్గట్టుగానే పరిణామాలు ఉన్నాయి.

**కాంగ్రెస్ లోకి ఫిరాయింపు..**

మొన్నటి ఎన్నికల్లో పటాన్ చెరు నుంచి ఎమ్మెల్యేగా గులాబీ పార్టీ నుంచి గెలిచారు. కానీ ఓ పదిమంది ఎమ్మెల్యేలతో పాటు కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారు. సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే గత కొంతకాలంగా మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ కార్యకలా పాలకు దూరంగా ఉన్నారు. ఆయన వ్యవహార శైలిలో సైతం స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. దీనికి చాలదు అన్నట్టు ఆయనకు అసెంబ్లీలో బిఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్ రావు వెన్నుదన్నుగా నిలవడం.. ఆయనపై వచ్చిన అవినీతి ఆరోపణలను తిప్పి కొట్టడం.. ప్రతిపక్ష ఎమ్మెల్యే అంటూ సంబోధించడం వంటివి చూస్తుంటే మాత్రం మహిపాల్ రెడ్డి తిరిగి గులాబీ గూటికి చేరడం ఖాయమని తెలుస్తోంది. త్వరలోనే ఆయన బిఆర్ఎస్ లో చేరిపోతారని కూడా పొలిటికల్ సర్కిల్స్ లో ప్రచారం ఉంది.

**మున్సిపల్ ఎన్నికల్లో సహకారం..**

అనుకోని రీతిలో కాంగ్రెస్ పార్టీలో చేరారు మహిపాల్ రెడ్డి. కానీ అక్కడ ఉండేందుకు పెద్దగా ఆయన మనస్సు అంగీకరించడం లేదని తెలుస్తోంది. అందుకే తిరిగి గులాబీ పార్టీలో చేరుతానని సంకేతాలు ఇచ్చారు. అదే సమయంలో ఆశించిన స్థాయిలో సానుకూలత రాలేదు గులాబీ బాస్ నుంచి. అయినా సరే తన సోదరుడితో పాటు కుమారుడిని బిఆర్ఎస్ లో ఉంచి.. మొన్నటి మున్సిపల్ ఎన్నికల్లో గులాబీ పార్టీకి తెరవెనుక సాయం చేశారు అన్నది మహిపాల్ రెడ్డి పై ఉన్న ప్రధాన ఆరోపణ. అయితే తిరిగి మహిపాల్ రెడ్డిని పార్టీలో చేర్పించేందుకు గులాబీ పార్టీ నేతలు కూడా సానుకూలంగా ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. మహిపాల్ రెడ్డి పై అసెంబ్లీలో మైనింగ్ ఆరోపణలు రాగా అండగా నిలిచారు హరీష్ రావు. పైగా కేటీఆర్ తో కూడా మహిపాల్ రెడ్డికి మంచి సంబంధాలు ఉన్నాయి. ఈ పరిస్థితులన్నీ చూస్తుంటే మాత్రం తిరిగి ఆయన కారు ఎక్కడం ఖాయమని తేలిపోయింది. అయితే అది ఎప్పుడు అన్నది తెలియడం లేదు. అయితే కచ్చితంగా మహిపాల్ రెడ్డి మాత్రం తిరిగి గులాబీ పార్టీలో చేరిపోతారని మాత్రం పొలిటికల్ సర్కిల్స్లో తెగ ప్రచారం నడుస్తోంది.

**పట్టున్న నాయకుడు కావడంతో..**

పటాన్ చెరు నియోజకవర్గంలో మంచి పట్టున్న నేత మహిపాల్ రెడ్డి. ఒక సాధారణ ఎంపీటీసీగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి అనతి కాలంలోనే ఎదిగారు. వరుసగా మూడుసార్లు గులాబీ పార్టీ తరపున ఎమ్మెల్యేగా గెలిచారు. 2014లో తొలిసారిగా అసెంబ్లీకి పోటీ చేసి గెలిచారు. 2018లో రెండోసారి విజయం సాధించారు. 2023లో మూడోసారి సైతం కాంగ్రెస్ ప్రభంజనాన్ని తట్టుకొని నిలబడ్డారు. అయితే వివిధ కారణాలతో ఆయన కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారు. కానీ తిరిగి వచ్చేస్తానని గులాబీ పార్టీకి సంకేతాలు పంపారు. అందుకే అనర్హత వేటు వేయాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్ లో మహిపాల్ రెడ్డి పేరు లేదు. తద్వారా గులాబీ పార్టీ కూడా ఆయన విషయంలో సానుకూలంగా ఉందని తెలుస్తోంది. త్వరలో ఆయనను తిరిగి పార్టీలో చేర్చుకోవడం ఖాయంగా ప్రచారం నడుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# కోమటిరెడ్డి రెడ్ బుక్!

భయపడిపోతున్నారు.

**లక్షల వసూలు..**

మునుగోడు అంటే ముందుగా గుర్తొచ్చే పేరు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. గత కొన్నేళ్లుగా ఆ నియోజకవర్గం ఎమ్మెల్యేగా రాజగోపాల్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తూ వచ్చారు. అయితే ఆయన తరచూ పార్టీలు మారుతూ వచ్చారు. ఈ క్రమంలో కొందరు ద్వితీయ శ్రేణి నాయకులు ఆయన వద్ద లక్షలకు లక్షలు వసూలు చేశారు. ఇప్పుడు నామినేటెడ్ పదవుల కోసం ఆయన వైపు ఆశగా చూస్తున్నారు. అయితే ఇదిగో మీ ట్రాక్ రికార్డ్ అంటూ ఓ బుక్ తీసుకొని చూపిస్తుండడంతో వారికి షాక్ తప్పడం లేదు. రాజగోపాల్ రెడ్డి పార్టీ మారిన ప్రతిసారి వారికి డబ్బులు పంపకాలు చేయక తప్పలేదు. అటువంటి వారికి ఇప్పుడు పదవులు ఇచ్చే అవకాశం లేదని రాజగోపాల్ రెడ్డి తేల్చి చెబుతున్నారు. దీంతో వారికి ఏం చేయాలో తెలియక పాలు పోవడం లేదు.

**కాంగ్రెస్ ద్వారా పొలిటికల్ ఎంట్రీ...**

2009లో కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు రాజగోపాల్ రెడ్డి. ఆ ఎన్నికల్లో భువనగిరి ఎంపీగా భారీ మెజారిటీతో గెలిచారు. అసెంబ్లీలో అడుగు పెట్టారు. 2016లో కాంగ్రెస్ పార్టీ ద్వారా ఎమ్మెల్సీ అయ్యారు రాజగోపాల్ రెడ్డి. 2018 ఎన్నికల్లో మునుగోడు నుంచి కాంగ్రెస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. కానీ అక్కడకు కొద్ది రోజులకు కాంగ్రెస్ పార్టీని విభేదించి భారతీయ జనతా పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యంగా మారింది. కానీ ఆ ఎన్నికల్లో రాజగోపాల్ రెడ్డి ఓడిపోయారు. 2023 ఎన్నికలకు ముందు తిరిగి కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఆ ఎన్నికల్లో అసెంబ్లీకి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. మంత్రి పదవి ఒప్పందం ఆయన కాంగ్రెస్లో చేరినట్లు వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు సమీపిస్తుంది. కానీ ఇంతవరకు ఆయనకు మంత్రి పదవి దక్కలేదు. దీంతో ఆయన తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు ప్రచారం నడుస్తోంది. అయితే రాజగోపాల్ రెడ్డి ఓ విషయంలో తీరని బాధతో ఉన్నారట. ఆయనకు పార్టీలో చాలామంది నేతలు డబ్బులు డిమాండ్ చేశారట. కాంగ్రెస్ నుంచి బిజెపిలో చేరిన క్రమంలో మునుగోడు లో ద్వితీయ శ్రేణి నాయకులు చాలామంది ఆయన వద్ద లక్షల రూపాయలు డబ్బులు తీసుకున్నారు. దిగువ స్థాయి నేతలకు పంచుతామని చెప్పి ఐదు లక్షల రూపాయలకు తక్కువ కాకుండా తీసుకున్నారని తెలుస్తోంది. కానీ అలా ఐదు లక్షలు తీసుకున్నవారు.. తాము మూడు లక్షలు ఉంచుకొని.. మిగతా రెండు లక్షల రూపాయలను మాత్రమే ముట్ట చెప్పారు. సచ్చినోడి పెళ్లికి వచ్చిందే కట్నం అన్నట్టు రాజగోపాల్ రెడ్డి వద్ద అందిన విధంగా దోచుకున్నారట. అయితే ఇలా డబ్బులు తీసుకున్న చాలా మంది రాజకీయ ప్రత్యర్థులతో చేతులు కలిపి రాజగోపాల్ రెడ్డిని ఓడించారట. మునుగోడు ఉప ఎన్నికలో ఇలా ప్రత్యర్థులతో చేతులు కలిపి చాలామంది నేతలు రాజగోపాల్ రెడ్డికి ద్రోహం చేశారట.

**నామినేటెడ్ పదవుల్లో నో ఛాన్స్..**

ప్రస్తుతం రాజగోపాల్ రెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీ శాసనసభ్యుడు. ఆయన ఇష్ట ప్రకారమే ఇప్పుడు నామినేటెడ్ పదవులు ఇస్తున్నారు. అయితే తాము పార్టీ కోసం కష్టపడ్డామని చాలామంది నేతలు ఆయన వద్దకు వెళుతున్నాను. తమకు పదవులు ఇవ్వాలని కోరుతున్నారు. అప్పుడే కోమటిరెడ్డి ఒక బుక్ బయటకు తీస్తున్నారు. అందులో ఒక్కొక్కరి చరిత్ర చదివి బయట పెడుతున్నారు. ఇదిగో ఇంత తీసుకున్నారు. పార్టీ మారిన క్రమంలో తన వెంట వచ్చేందుకు ఇంత మొత్తంలో మీకు అందింది. అయినా సరే మీరు పార్టీకి న్యాయం చేయలేదు. పార్టీకి అనుకూలంగా పనిచేయలేదు. అని రాజగోపాల్ రెడ్డి చెబుతుండడంతో వారు షాక్ కు గురవుతున్నారు. అలాగని నిజంగా పనిచేసిన వారికి రాజగోపాల్ రెడ్డి నామినేటెడ్ పదవులు కేటాయిస్తున్నారు. తెలంగాణ పొలిటికల్ సర్కిల్లో ఇప్పుడు ఇదే హాట్ టాపిక్. ఏపీ పొలిటికల్ సర్కిల్ నారా లోకేష్ రెడ్బుక్ హల్చల్ చేస్తుండగా.. తెలంగాణలో మాత్రం కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రెడ్ బుక్ సొంత పార్టీ వారిని సెగలు పుట్టిస్తోంది.

# అసెంబ్లీలో సమస్యలు చర్చకు రాకుండా చేశారు

ఒకరోజు విద్యుత్ ఉద్యోగులకు చెక్కులు ఇవ్వాలని 4 గంటలు వృథా చేశారని.. మండిపడ్డారు. కేరళ ఎన్నికల కోసం శాసనసభని 30వ తేదీనే బంద్ పెట్టారు. కేరళ ఎన్నికలు మీకు అవసరం ఏమో..? తెలంగాణ ప్రజలకు, బీఆర్ఎస్ పార్టీకి శాసనసభ ముఖ్యం, ప్రజా సమస్యలు ముఖ్యమని హరీష్ రావు స్పష్టం చేశారు. శాసనసభలో పహిల్వాన్లు అని రేవంత్ రెడ్డి అంటాడు, కత్తులతో తలలు తీసేస్తామని ఇంకో సభ్యుడు అంటాడు. మరి ఇవన్నీ ఎథిక్స్ కమిటీకి రిఫర్ చేయరా..? కాంగ్రెస్ సర్కార్ను హరీష్ రావు ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి ఎన్నోసార్లు అనాగరిక భాష మాట్లాడాడు, మరి అది రిఫర్ చేయరా ఎథిక్స్ కమిటీకి..? అని అడిగారు. మీరు అసెంబ్లీలో మా గొంతు నొక్కే ప్రయత్నం చేసినా, ప్రజాక్షేత్రంలో మిమ్మల్ని నిలదీస్తూనే ఉంటామని హరీష్ రావు హెచ్చరించారు. రేవంత్ రెడ్డి, సీఆర్ పాటిల్ వ్యాఖ్యలకు మధ్య తేడా లేదని హరీష్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వమే అన్ని అనుమతులు ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు, సుప్రీంకోర్టు కూడా కాళేశ్వరం చాలా గొప్ప ప్రాజెక్టు అని ప్రశంసించాయి. నితిన్ గడ్కరీ, పీవీ నరసింహన్ లాంటి ఎందరో ప్రముఖులు కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణాకు వరప్రదాయిని అని అన్నారు. ఇటీవల పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం పెట్టిన ఎకనామిక్ సర్వేలో కాళేశ్వరం వల్ల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని చెప్పింది. అసెంబ్లీలో ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా కాళేశ్వరం వల్ల గత రెండేళ్లలో వేల ఎకరాల సాగు భూమి విస్తీర్ణత పెరిగిందని నివేదిక పెట్టాడు. ఆలేరు నియోజకవర్గంలో గంధమల్ల ప్రాజెక్టుకు, మూసీలో తెచ్చే గోదావరి నీళ్లు కాళేశ్వరం నుండి వచ్చేవే కదా అని అన్నారు. సీఆర్ పాటిల్ ఒకసారి తెలంగాణకు వచ్చి ఇక్కడ రైతులను అడిగితే, నీళ్లు ఎప్పుడు వచ్చాయి, ఎలా వచ్చాయని స్పష్టంగా తెలుస్తుందన్నారు. కేవలం బీఆర్ఎస్ పార్టీ మీద బురదజల్లడానికే కాళేశ్వరం గురించి తప్పుగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఒక్క రూ.50 కోట్లు ఇస్తే ఇంకొక 2 లక్షల ఎకరాల ఆయకట్టు వస్తుందని, రెండేళ్ల నుండి దాదాపు 20 లేఖలు రాస్తున్నా ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందిస్తలేదని అన్నారు. మీకు మా మీద కోపం ఉంటే తీర్చుకోండి.. కానీ ఆ కోపాన్ని రైతుల మీద చూపకండని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు.

# ఏప్రిల్ 2 నుంచి పెద్ద ఎత్తున గ్రామసభలు

(మొదటి పేజీ తరువాయి)

99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామసభలను పెద్ద ఎత్తున నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన ప్రజాభవన్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. మొదట ముఖ్యమంత్రి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పెద్ద ఎత్తున చదివి వినిపించాలని సూచించారు. రైతు భరోసా లబ్ధిదారుల పేర్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను సాధ్యమైనంతవరకు గ్రామ సభలో చదివి వినిపించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం ఆ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు గ్లాస్ పాలు, మూడు రోజులపాటు రాగి జావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసేలా వివరించాలన్నారు. వీటిని వివరించే క్రమంలో సాంస్కృతిక శాఖ, పౌర సంబంధాల శాఖ సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నాం, గ్రామాల వారిగా విడుదలైన నిధుల వివరాలను అందుబాటులో పెట్టుకుని గ్రామసభ రోజు ఆ గ్రామానికి ఎంత చేరిందో ప్రకటించాలి అన్నారు. ÷-రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం అవుతున్న తీరును ఎప్పటికప్పుడు చీఫ్ సెక్రటరీ మరియు ప్రణాళికా శాఖ జిల్లా కలెక్టర్ ల నుంచి సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకే పరిమితం కాదు మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవా రంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.

# అమరావతిపై కేంద్రం చట్టం

(మొదటి పేజీ తరువాయి)

దాంతో పెట్టుబడులు పెట్టేవారు కూడా వెనుకంజ వేశారన్నారు. 2019లో మనం మళ్లీ గెలిచి ఉంటే.. ఆదర్శ నగరంగా అమరావతి నిర్మాణం అయ్యేదని పేర్కొన్నారు. రాజధానిపై వైసీపీ విమర్శలను తిప్పికొట్టాలంటూ టీడీపీ శ్రేణులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశర చేశారు. రాయలసీమ ఎత్తిపోతలపై వైసీపీ నేతలు రాద్ధాంతం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ తప్పుడు ప్రచారాన్ని ఎక్కడికక్కడ ఖండించాలని స్పష్టం చేశారు. నేరచరిత్ర ఉన్న వారిపట్ల అప్రమత్తంగా ఉండాలని శ్రేణులకు హితవు పలికారు. పార్టీలోని కార్యకర్తల పట్ల సత్ప్రవర్తనతో మెలగాలంటూ ప్రజాప్రతినిధులకు సూచించారు. కార్యకర్తలను ఆప్యాయంగా దగ్గరకు తీసుకోవాలని తెలిపారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను నష్టాల నుంచి గ్టటెక్కిస్తున్నామని వివరించారు. ఈ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం రూ.11,400 కోట్ల నిధులు ఇచ్చిందని గుర్తు చేశారు. నక్కపల్లిలో మిట్టల్ స్టీల్‌ఎ÷-లాంట్‌కు సైతం శంకుస్థాపన చేశామని చెప్పారు. దివ్యాంగులకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. నాడు పట్టిసీమను వ్యతిరేకించారు.. నేడు పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీటిని అందించిందని చెప్పారు. మిగులు నీళ్లను రాయలసీమకు అందిస్తున్నామని పేర్కొన్నారు. తుంగభద్ర డ్యామ్ గేట్లకు సైతం మరమ్మతులు చేస్తున్నామని చెప్పారు. శ్రీశైలం డ్యామ్ ప్లంజ్ పూల్ పూడ్చే పనులు కూడా చేపట్టామని వివరించారు. గ్రీన్ హైడ్రోజన్ హబ్‌గా మార్చేందుకు అనేక ప్రాజెక్టులు తెచ్చామన్నారు. జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలకు పదవులు కేటాయించి నాయకత్వాన్ని పెంచుతామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మగ్గాలు ఉన్న చేనేతలకు 200 యూనిట్లు, మరమగ్గాలు ఉన్న చేనేతలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తామని సీఎం చంద్రబాబు ప్రకటించారు.

# హర్మూజ్‌పై ఇరాన్ పట్టుబిగింపు

(మొదటి పేజీ తరువాయి)

చేయడానికి ఆ దేశ పార్లమెంట్ భద్రతా కమిటీ ఆమోదం తెలిపింది. హర్మూజ్ మేనేజ్‌మెంట్ ప్రణాళికకు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో, ఇకపై ఈ జలసంధి గుండా వెళ్లే చమురు ట్యాంకర్ల నుంచి భారీ మొత్తంలో రుసుము వసూలు చేయనున్నారు. ఒక్కో ట్యాంకర్‌పై గరిష్ఠంగా సుమారు రూ.18.90 కోట్ల వరకు టోల్ విధించనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ నిర్ణయం వెనుక హర్మూజ్‌పై తమ సార్వభౌమాధికారాన్ని బలోపేతం చేయాలన్న లక్ష్యం ఉందని ఇరాన్ అధికారిక మీడియా పేర్కొంది. కొత్త విధానంలో భాగంగా సముద్ర భద్రతను పెంచడం, నౌకాయాన నియంత్రణను కట్టుదిట్టం చేయడం, ఆర్థిక నియమావళిని అమలు చేయడం వంటి అంశాలు ఉన్నాయి. అ టోల్ వ్యవస్థను అనుసరించి ఇప్పటికే 26 నౌకలు ఈ మార్గం గుండా ప్రయాణించినట్లు తెలిపింది. ఆయా నౌకలు అవసరమైన పత్రాలు సమర్పించి అనుమతి కోడ్‌లు పొందినట్లు సమాచారం. అయితే ఈ నిర్ణయంపై అంతర్జాతీయ స్థాయిలో తీవ్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి. దీనిని ఖండిస్తూ, హర్మూజ్ వంటి అంతర్జాతీయ జలమార్గాలపై ఏకపక్ష నియంత్రణను ప్రపంచ దేశాలు అంగీకరించబోవని హెచ్చరించింది. అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్క్ రుబియో ఈ చర్యలను వ్యంగ్యంగా విమర్శిస్తూ, అంతర్జాతీయ నౌకాయాన స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలని పేర్కొన్నారు. ఇదే సమయంలో జీ7 దేశాలు కూడా ఈ నిర్ణయాన్ని తప్పుబడుతూ, సముద్ర మార్గాల్లో స్వేచ్ఛాయుత రవాణా కొనసాగేందుకు తక్షణ చర్యలు అవసరమని సూచించాయి.

# శ్రీశైలంలో అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి

విద్యుత్ ఉత్పత్తి చేస్తోందంటూ మంత్రి జూపల్లి కృష్ణారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దీంతో వేసవి నీటికి కటకట ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. శ్రీశైలం ప్రాజెక్టులో పవర్ జెనరేషన్ చేయొద్దని నిబంధన ఉందని.. ట్రయిల్స్ చేయొద్దని జీవో కూడా ఉందని అన్నారు. తాగునీటి కోసం మాత్రమే వినియోగించాలని సమైక్య రాష్ట్రంలో ఇచ్చిన జీవో స్పష్టంగా ఉందని మంత్రి జూపల్లి అన్నారు. తెలంగాణ హైకోర్టులో గతంలో పిల్ ఫైల్ కూడా చేశామని..జస్టిస్ పినాకి గోష్ ఇచ్చిన తీర్పు కూడా ఉందని అన్నారు. కరెంటు ఉత్పత్తి చెయ్యడానికి వీలు లేదని అన్నారు. దొంగతనంగా కరెంటు తీసుకోవాల్సిన ఖర్మ ఏపీకి ఎందుకని అన్నారు మంత్రి జూపల్లి. ధర్నా చేస్తామని చెప్పడంతో ఏపీ ప్రభుత్వం పంపింగ్ ఉపసంహరణ చేసుకుందని అన్నారు. పాలమూరు రైతాంగం, ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు. వాటర్ అలకేషన్ అంశం కోర్ట్ లో పెండింగ్ లో ఉందని... 69 శాతం తెలంగాణకు 31 శాతం ఆంధ్రకు వాటా రావాల్సి ఉందని అన్నారు. ప్రభుత్వం మన రాష్ట్ర హక్కును కాపాడుతుందని.. అక్రమంగా నీటిని తరలిస్తే ప్రజల పక్షాన కాంగ్రెస్ పోరాటం చేస్తోందని అన్నారు. మంత్రి జూపల్లి వ్యాఖ్యలతో ఏపీ తెలంగాణ మధ్య నీటి వివాదం మరోసారి తెరపైకి వచ్చింది.

# హైదరాబాద్‌లో జయలలిత ఇల్లు సీజ్

చెందిన ఇల్లు సీజ్ చేశారు. ఇంటిపన్ను బకాయిలు చెల్లించకపోవడంతో ఈ చర్య తీసుకున్నారు. హైదరాబాద్‌లో ఉన్న ఆమె ఇంటిని జీహెచ్ఎంసీ అధికారులు సోమవారం సీజ్ చేశారు. శ్రీనగర్ కాలనీలో ఉన్న ఆమె ఇంటికి సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలు చెల్లించకపోవడంతో అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. జీహెచ్ఎంసీ అధికారులు ఫిబ్రవరిలోనే ఆస్తిపన్ను బకాయిలపై నోటీసులు జారీ చేశారు. అయితే జయలలితకు సంబంధించివారి నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఈ క్రమంలో శ్రీనగర్ కాలనీలో ఉన్న జీ?4 భవనాన్ని సీజ్ చేశారు. ఈ ఇంటికి సంబంధించి 2017 నుంచి సుమారు రూ.83 లక్షల ఆస్తి పన్ను బకాయిలు ఉన్నాయని సమాచారం. సోమవారం జీహెచ్ఎంసీ ఏఎంసీ బాల్‌రాజ్ ఆధ్వర్యంలో సిబ్బంది జయలలిత ఇంటిని సీజ్ చేశారు. మార్చి 31 వరకు ఓటీఎస్ స్కీమ్ అందుబాటులో ఉందని, ఆ రాయితీ పోగా మొత్తం రూ.82,91,822 మేర బకాయిలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. జయలలితకు సంబంధించిన ఈ భవనంలో గతంలో ప్రైవేట్ కార్యాలయాన్ని నిర్వహించారు. అయితే ఈ భవనాన్ని 2017 నుంచి నివాసానికి వాడుకుంటున్నామని.. కాబట్టి రెసిడెన్షియల్‌గా మార్చాలని జీహెచ్ఎంసీ అధికారుల్ని జయలలిత మేనల్లుడు, చెన్నైకి చెందిన దీపక్ జయకుమార్ గతంలో కోరారు.

# కేరళలో రాహుల్ ఉద్ధృత ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

వరుసగా రెండోరోజు ఆయన వివిధ ప్రాంతాల్లో ప్రచారం నిర్వహించారు. అయితే అధికార అధికార లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్, బీజేపీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. సిద్ధాంతాలకు వ్యతిరేకంగా బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టిందని ఆరోపించారు. అందువల్లే ఈ ఎన్నికల్లో ఎల్డీఎఫ్ గెలవాలని మోదీ కోరుకుంటున్నారని అన్నారు. బీజేపీతో కూడిన ఎల్డీఎఫ్‌కు, కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్‌కు మధ్యే ఎన్నికల పోరాటం జరుగుతోందన్నారు. కన్నూరులో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. స్వతంత్ర అభ్యర్థులుగా పోటీచేస్తున్న సీపీఎం మాజీ నేతలు వి.కున్హికృష్ణన్, టీవీ గోవిందన్‌లు కూడా రాహుల్ ప్రసంగించిన వేదికపై పాల్గొన్నారు. ఈ ఎన్నికలు రెండు సిద్ధాంతాలకు మధ్య జరుగుతున్న పోరని, తొలిసారి బీజేపీ-లెఫ్ట్ ఫ్రంట్ చేతులు కలపడం అంతా చూస్తున్నామని రాహుల్ అన్నారు. బీజేపీతో ఎల్డీఎఫ్ జత కట్టడం ఇష్టంలేకనే ఆ పార్టీలోని కొందరు సీనియర్లు యూడీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీ చేస్తున్నారని చెప్పారు. లెఫ్ట్ ఫ్రంట్ ఇంకెంతమాత్రం వామపక్ష పార్టీ కాదని, అతివాద రైట్‌వింగ్ పార్టీ అని పేర్కొన్నారు.

# నిర్మాణ కార్మికుల భద్రతే లక్ష్యం....





## సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్.....

**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య:** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం, భద్రత మరియు భీమాపై అవగాహన కల్పించేందుకు సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఈరోజు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. సీపీ డాక్టర్ ఎం. రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో కొల్లూరు, నార్సింగి, గచ్చిబౌలి ప్రాంతాలకు చెందిన నిర్మాణ కార్మికుల ప్రతినిధి లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా లేబర్ డిపార్ట్‌మెంట్, మున్సిపల్ కార్పొరేషన్, ప్రావిడెంట్ ఫండ్ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి, కార్మికుల చట్టపరమైన హక్కులు, ప్రభుత్వ పథకాలు మరియు ఇన్సూరెన్స్ ప్రయోజనాలపై సమగ్రంగా వివరించారు. పని ప్రదేశాల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారా ప్రాణహానిని అరికట్టవచ్చని అధికారులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ,లి . మహిళలు, చిన్నారుల విషయంలో లేదా ప్రమాదాలు జరిగినప్పుడు గుర్తింపులో ఎదురయ్యే సమస్యలను నివారించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేయాలని తెలిపారు. లేబర్ క్యాంపుల్లో స్పష్టమైన నిబంధనలు, భద్రత చర్యలు కచ్చితంగా అమలు చేయాలని, పీఎఫ్, ఈఎస్ఐ వంటి ప్రయోజనాలు కార్మికులకు అందేలా సంబంధిత శాఖలతో సమన్వయంగా పనిచేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా, గంజాయి వంటి మాదకద్రవ్యాలపై లేబర్ క్యాంపుల్లో తరచూ తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రమాదాలు లేదా కేసులు జరిగినప్పుడు బాధితులతో సానుభూతితో వ్యవహరించాలని, దూర ప్రాంతాల నుండి వచ్చిన కార్మికులకు కనీస వసతి సౌకర్యాలు, పరిశు భ్రమైన వాతావరణం కల్పించాలని సూచించారు. కార్మికుల భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని, ప్రమాద బీమా, ఆరోగ్య పరీక్షా శిబిరాలు నిర్వహించి వారి సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, చట్ట నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీపీ హెచ్చరించారు. శేరిలింగంపల్లి డీసీపీ సిహెచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ...కార్మికుల సంక్షేమం, భద్రత మరియు చట్టపరమైన నిబంధనల అమలుపై పలు కీలక సూచనలు చేశారు. కార్మికులకు తగిన సౌకర్యాలు కల్పించడం, ఆరోగ్య మరియు భద్రత ప్రమాణాలు కచ్చితంగా పాటించడం అత్యవసరమని పేర్కొన్నారు. కార్మికుల జీతాలు సమయానికి చెల్లించడం, కనీస వేతనాలు అమలు చేయడం, ఇన్సూరెన్స్ సదుపాయాలు అందుబాటులో ఉంచడం ద్వారా ప్రమాదాల సమయంలో వారికి రక్షణ కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్మిక చట్టాలను పూర్తిగా అమలు చేసి, ఎలాంటి ఉల్లంఘనలు జరగకుండా పర్యవేక్షణ చేయాలని సూచించారు. అలాగే పరిశ్రమలు, లేబర్ క్యాంపుల్లో సీసీ కెమెరాలు, యాక్సెస్ కంట్రోల్ వంటి భద్రతా వ్యవస్థలు ఏర్పాటు చేయాలని, కార్మికులకు సేఫ్టీ ట్రైనింగ్, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని వివరించారు. అదనంగా, లేబర్ క్యాంపుల్లో తగిన లైటింగ్ ఏర్పాటు చేయడం, ప్రతి కార్మికుడి పూర్తి వివరాలను నమోదు చేసి భద్రపరచడం అవసరమని పేర్కొన్నారు. కార్మికులు పనికి వెళ్లే సమయంలో వారి పిల్లల కోసం స్టడీ సౌకర్యాలు కల్పించి, అవసరమైన మౌలిక వసతులు అందించాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. లేబర్ క్యాంపుల్లో ఏవైనా అనుకోని సంఘటనలు జరిగినప్పుడు బాధ్యతాయుతంగా స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

పిఎఫ్ ప్రాంతీయ కమిషనర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఉద్యోగుల భవిష్యత్ భద్రత కోసం ఈ పీ ఎఫ్ ఉ ఎంపీ చట్టం అమలు ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ చట్టం నిర్దిష్ట సంఖ్యకు పైగా ఉద్యోగులు ఉన్న సంస్థలకు వర్తిస్తుందని, ఒకసారి అమల్లోకి వచ్చిన తరువాత ఉద్యోగుల సంఖ్య తగ్గినా కూడా కొనసాగుతుందని వివరించారు. నిర్దిష్ట వేతన పరిమితి వరకు ఉన్న ఉద్యోగులకు పీఎఫ్ సభ్యత్వం తప్పనిసరి అని, ఉద్యోగి అంటే సంస్థలో వేతనం కోసం పనిచేసే ప్రతి వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ చట్టం కింద ప్రావిడెంట్ ఫండ్, పెన్షన్, ఇన్సూరెన్స్ పథకాల ద్వారా ఉద్యోగులకు భవిష్యత్‌లో ఆర్థిక భద్రత కల్పించబడుతుందని చెప్పారు. అలాగే ప్రత్యేక పథకాల ద్వారా గతంలో నమోదు కాని ఉద్యోగులను స్వచ్ఛందంగా నమోదు చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు. కొత్తగా ఉద్యోగాల్లో చేరిన వారికి ప్రోత్సాహకాలు అందించే పథకాలు కూడా అమల్లో ఉన్నాయని, వాటి ద్వారా ఉద్యోగులకు ఆర్థిక సహాయం లభిస్తుందని పేర్కొన్నారు. సంస్థలు ఉద్యోగుల వివరాలను సక్రమంగా నమోదు చేసి, సమయానికి చెల్లింపులు చేయడంతో పాటు నిబంధనలు కచ్చితంగా పాటించాలని సూచించారు. లేబర్ డిపార్ట్మెంట్ జాయింట్ కమిషనర్ శ్యాంసుందర్ రెడ్డి మాట్లాడుతూ..పనిచేసే ప్రదేశాల్లో కార్మికుల హక్కులు, వారి ప్రయోజనాల కోసం ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల పూర్తి వివరాలు సేకరించి వారికి అవసరమైన సౌకర్యాలు కల్పించాలని సూచించారు. కార్మికులకు కనీస వేతనాలు తప్పనిసరిగా చెల్లించడంతో పాటు, అదనపు పని చేస్తే ఓవర్‌టైం వేతనం ఇవ్వాలని చెప్పారు. ప్రతి కార్మికుడి ఆధార్, బ్యాంక్ ఖాతా వివరాలు నమోదు చేసి, ప్రమాదాలు జరిగినప్పుడు వారికి సహాయం అందేలా చూడాలని తెలిపారు. అలాగే అన్ని కార్మికుల వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలని, రెగ్యులర్ మరియు తాత్కాలిక కార్మికుల వివరాలు కూడా తప్పనిసరిగా ఉంచాలని సూచించారు. ఈ నియమాలు పాటించని యాజమాన్యాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులకు వెంటనే సహాయం అందేలా బాధ్యతగా వ్యవహరించాలని ఆయన తెలిపారు. సిఎంసి డిప్యూటీ కమిషనర్ జ్యోతి మాట్లాడుతూ.... నిబంధనలు పాటించని నిర్మాణ సైట్లపై జరిమానాలు విధించడంతో పాటు అవసరమైతే కఠిన చర్యలు కూడా తీసుకుంటామని తెలిపారు. కార్మికులకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం, మరుగుదొడ్లు, తాగునీరు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం తప్పనిసరి అని సూచించారు. పరిసర ప్రాంతాల్లో పరిశు భ్రతను కాపాడాలని, లేకపోతే కార్మికులు వ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఐపీఎస్, శేర్లింగంపల్లి డీసీపీ సిహెచ్ శ్రీనివాస్, శేర్లింగంపల్లి అడిషనల్ డీసీపీ ఎం. ఉదయ్ రెడ్డి, ప్రాంతీయ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ దుర్గాప్రసాద్, పీఎఫ్ కమిషనర్ మనోజ్ కుమార్, కార్మిక శాఖ జాయింట్ కమిషనర్ శ్యామ్ సుందర్ రెడ్డి, సిఎంసి డిప్యూటీ కమిషనర్లు కృష్ణమోహన్, జ్యోతి పాల్గొన్నారు.

## ప్రగతి ప్రణాళిక కార్యాచరణ భాగంగా నాలుగో వార్డులో సమస్యలపై పర్యవేక్షించిన మున్సిపల్ చైర్మన్..



**ఆలేరు మార్చి 31 ప్రభాత సూర్య.:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టినటువంటి ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో 4వ వార్డు పరిధిలోని ఉన్న అన్ని సమస్యలపై పర్యవేక్షించిన నూతనంగా ఎన్నికైనటువంటి చైర్ పర్సన్ బీజని బాలమణి-భాస్కర్, వైస్ చైర్మన్ అంగడి ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్, రెడ్డి, 4వ వార్డు కౌన్సిలర్ బీజని కళ్యాణి మధు, మంగ నరసింహులు, కటకం ఆంజనేయులు,సీస సత్తయ్య ,బెదరకోట దుర్గేష్ , గట్టు శ్రీను, దుడుక గణేష్ , కటకం సిద్ధిరాజు , చిట్టిమెళ్ళ వెంకటేష్ , గుడారపు శ్రీను,యూత్ సభ్యులు అంజన్ కుమార్,టీంకు, నవీన్, 4వ వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దేశరక్షణలో తొలి అడుగు ఎన్ సి సి ...




**ఆలేరు మార్చి 31 ప్రభాత సూర్య...:** విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని అలవరచుకుని దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని, దేశ రక్షణలో తొలి అడుగు ఎన్ సి సి నే అని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల, ఎన్ సి సి అధికారి దూడల వెంకటేష్ అన్నారు. ఆలేరులో జడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 2026-27 సంవత్సరానికి గాను మంగళవారం రోజున పదో ఎన్సీసీ వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆర్మీ వింగ్ కి సంబంధించిన ఎంపికలను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. క్రమశిక్షణ, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించి ఉత్తమ లక్షణాలు గలయువతను తయారు చేసేందుకు ఎన్ సి సి ఉపయోగపడుతుందని అన్నారు. ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగ పరచుకుంటే విద్యార్థుల భావి జీవితం బంగారు బాటఅవుతుందని అన్నారు. ఎన్ సి సి క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఇంకా ఎన్నో విషయాలు అలవాడుతాయని అన్నారు. దీని ద్వారా భవిష్యత్తులో ఏదైనా సాధిస్తాననే నమ్మకం పెరుగుతుందని అన్నారు. దేశం కోసం పని చేయాలన్న ఆలోచన కలుగుతుందని అన్నారు. ఈ శిక్షణ రెండు సంవత్సరాలు విద్యార్థులకు సైనిక విభాగానికి సంబంధించి డ్రిల్, పరేడ్, వెఫన్ ట్రైనింగ్, మ్యాప్ రీడింగ్, హెల్త్ అండ్ అవేర్నెస్, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత, ఫీల్డ్ క్రాఫ్ట్ బాటిల్ క్రాఫ్ట్ మరియు శారీరక తదితర అంశాలలో ఉంటుందన్నారు. అంతేకాకుండా విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్లు కూడా లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా 67 మంది విద్యార్థులకు వారి వారి శారీరక సామర్థ్యాన్ని పరీక్షించి, 49 మందిని ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో పదవ తెలంగాణ ఎన్ సి సి బెటాలియన్ వరంగల్ అధికారులు ఇన్స్ట్రక్టర్ అజీమ్ అలీ, హావల్దార్ ఉద్దవ్ తాన్ శెట్టి, ఉపాధ్యాయ బృందం, కాడెట్లు వినయ్ మనోజ్, సంజయ్, రిత్విక్, వరుణ్, రేచల్, భార్గవి, భవాని తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 3న భువనగిరిలో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాప్ ను జయప్రదం చేయండి: కొండమడుగు నర్సింహ్మా



**భువనగిరి, మార్చి 31(ప్రభాత సూర్య):** ఏప్రిల్ 3వ తేదీన భువనగిరిలోని సుందరయ్య భవన్ లో నిర్వహిస్తున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్క్ షాప్ ను జిల్లా, మండల కమిటీ సభ్యులు పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ ఒక ప్రకటన ద్వారా తెలియజేసినారు. అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం, వామపక్ష పార్టీల పోరాటాల ఫలితంగా 2005 సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కేంద్రంలోని మోడీ బిజెపి ప్రభుత్వం ఎత్తివేసి విబి - జి రామ్ జి చట్టాన్ని తీసుకొచ్చి కూలీల పొట్టలు కొట్టాలని చూస్తున్నారని విమర్శించారు. ప్రతి బడ్జెట్ లో నిధులు తగ్గిస్తు కొత్త కొత్త జీఓలు తెచ్చి కూలీల సంఖ్య తగ్గిస్తూ చేసిన పనికి వారం వారం డబ్బులు ఇవ్వకుండా, చేసిన పనికి కూలీ ఎంత వస్తుందని తెలిపే పే స్లిప్ లు ఇవ్వక పోవడం, పని ప్రదేశాల్లో మౌలిక వసతులు తగ్గిస్తూ చట్టంలో ఉన్న హక్కులను కూడా తొలగించారని విమర్శించారు. 3న నిర్వహించే ఈ వర్క్ షాప్ లో పాత ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని, నూతన చట్టాన్ని రద్దు చేయాలని, భూ సమస్యలను పరిష్కరించాలని ఏప్రిల్ 5 నుండి మే 20 వరకు గ్రామ గ్రామాన పర్యటనలు చేసి వ్యవసాయ కూలీలను, ఉపాధిహామీ కార్మికులను కదిలించి ఉద్యమాలు చేపట్టడానికి పోరాట కర్తవ్యాలను రూపొందిస్తామని తెలిపారు. ఈ వర్క్ షాప్ కు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి. నాగయ్య, ఆర్. వెంకట్రాములు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారని నర్సింహ తెలిపారు.

## హైదర్ నగర్ అలీ తలాబ్ చెరువును సుందరీ కరణ చేయాలి..

### హైదర్ నగర్ ఎంసీపీఐ (యూ) పార్టీ కన్వీనర్ ఇక్రాన్ షేక్ అద్వర్యంలో ఉప కమిషనర్ కు వినతిపత్రం..




**శేరిలింగంపల్లి ప్రభాత సూర్య :** ఆల్విన్ కాలనీ సర్కిల్ హైదర్ నగర్ లో గల అలీ తలాబ్ చెరువును సుందరీకరణ చేయాలనీ ఆల్విన్ కాలనీసర్కిల్ ఉప కమిషనర్ ని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. 2022లో శిలాఫలకం వేసి ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి పనులు చేయలేదు మురుగునీరు చెరువులో కలవడం వలన చెరువు నిండా గుర్రపు డెక్క నిండిపోయింది. ఓ పక్క దుర్వాసనలను వెదజల్లుతుంది మరోపక్క దోమలు విపరీతంగా పెరిగిపోవడంతో స్థానికంగా ఉన్న ప్రజలు అనారోగ్య సమస్యలకు పాలవుతున్నారని,.పక్కనే ఉన్న గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులు, ప్రజలు డెంగ్యూ లాంటి ప్రాణాంతక జ్వరాలతో ఇబ్బందులు పడే అవకాశాలు ఉన్నాయని కమిషనర్ కి వివరించడం జరిగింది. హైదర్ నగర్ అలీ తలాబ్ చెరువులో గుర్రపు డెక్క వెంటనే తొలగించి ప్రజలను ఆరోగ్యాలు అవకుండా కాపాడాలని, చెరువు సుందరికరణ పనులను వెంటనే పూర్తిచేయాలని కోరగా సానుకూలంగా స్పందించి వెంటనే చర్యలు చేపడతామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో యంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి వర్గ సభ్యులు ఇస్లావత్ దశరథ్ నాయక్, పల్లెమురళి, హైదర్ నగర్ డివిజన్ కన్వీనర్ ఇక్రాన్ షేక్, స్థానిక వాసులు అఫ్రోజ్, జహంగీర్ ముస్తఫా హాజరయ్యారు.

## ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పై అవగాహన సదస్సు.....





**ఆలేరు మార్చి 31 ప్రభాత సూర్య.. :** ఆలేరు మున్సిపాలిటీ పరిధిలో మహిళ సమైక్య భవనంలో జిల్లా పరిశ్రమల కేంద్రం (డీఐసీ) ఆధ్వర్యంలో ఉద్యమ్ రిజిస్ట్రేషన్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఈడీసీ మేనేజర్ కుమ్మరికుంట్ల రంజిత్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ వ్యాపారం ప్రారంభించాలనుకునేవారు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఉద్యమ్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు. దీనివలన ప్రభుత్వం అందించే పలు రకాల రుణ సౌకర్యాలు, సబ్సిడీలు, ఇతర ప్రోత్సాహకాలు పొందవచ్చని అన్నారు. అలాగే లీడ్ బ్యాంక్ ఆఫీసర్ వంశీ మాట్లాడుతూ బ్యాంకింగ్ వ్యవస్థలో రుణాల మంజూరు విధానం, బ్యాంకులు పాటించే నిబంధనలు, ఉద్యమ్ రిజిస్ట్రేషన్ ప్రాముఖ్యతపై వివరించారు. అదేవిధంగా ఏపిఎం సత్యనారాయణ మాట్లాడుతూ మహిళలు సహ స్వయం ఉపాధి చేపట్టాలనుకునే ప్రతి ఒక్కరూ ఉద్యమ్ రిజిస్ట్రేషన్ చేసుకొని ప్రభుత్వ పథకాలను పొందాలని తెలిపారు. జిల్లా ఈడిసి ఆధ్వర్యంలో సుమారు 50 మందికి ఉచితంగా ఉద్యమ్ రిజిస్ట్రేషన్ చేసిన సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈడిసి అసిస్టెంట్ మేనేజర్ మహేష్, సీసీ ఆనంద్, గొలనుకొండ నరసింహారెడ్డి, సరస్వతి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**తుర్కపల్లి, మార్చి 31 ప్రభాతసుర్య:** బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం తుర్కపల్లి మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ స్థాయి కమిటీలను నియమించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బబ్బురి రవీంద్రనాథ్ గౌడ్, మండల సెక్రెటరీ జనరల్ సాగర్ల పరమేష్ యాదవ్, మాజీ సర్పంచులు గుంటి శ్రీశైలం యాదవ్ ,బిచ్చు నాయక్ ,భాస్కర్, వెంకటరెడ్డి, కనకయ్య, పాల్గొన్నారు

## బసంతపురంలో NREGS నిధులతో రూ.5 లక్షల సీసీ రోడ్డు ప్రారంభం



**ఆలేరు, మార్చి 31: ప్రబాత సూర్య :** గ్రామీణ అభివృద్ధిలో భాగంగా బసంతపురం గ్రామంలో (చీ=జు+ూ) నిధులతో రూ.5 లక్షల వ్యయంతో మంజూరైన సీసీ రోడ్డుకు మంగళవారం రోజు గ్రామ సర్పంచ్ మెండు రత్నమాల సత్తిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుల్లపల్లి రాజు గౌడ్, వార్డు సభ్యులు మెండు ఉపేందర్ రెడ్డి, గంధ మల్ల కవిత, వడ్లకొండ రాములమ్మ, ములకలపల్లి రమేష్, వడ్లకొండ మాధవి గార్లు పాల్గొన్నారు. సీసీ రోడ్డు పనులను ప్రారంభించి, గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి పని చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ప్రముఖులు మెండు భాస్కర్ రెడ్డి, మెండు మధుసూదన్ రెడ్డి, మెండు మహేందర్ రెడ్డి, గంధ మల్ల బాలకృష్ణ, గుళ్ళపల్లి స్వామి, వడ్లకొండ నరసయ్య, వడ్లకొండ రాజయ్య, వడ్లకొండ స్వామి, వడ్లకొండ మహేష్ బాబు, మెండు భగవాన్ రెడ్డి, నారెడ్డి చంద్రారెడ్డి, వడ్లకొండ శివ, మెండు సాయికుమార్ రెడ్డి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.బసంతపురం గ్రామానికి సీసీ రోడ్డు మంజూరు చేసిన ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బిర్ల ఐలయ్య గారికి గ్రామ ప్రజలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం మరిన్ని నిధులు మంజూరు చేసి, ఇలాంటి అభివృద్ధి పనులు కొనసాగించాలని కోరారు.

## ఇసుక ట్రాక్టర్ స్వాధీనం

**మిర్యాలగూడ మార్చి 31:- ( ప్రభాత సూర్య )** : మిర్యాలగూడ మండలం తడకమళ్ళ గ్రామ శివారులోని మూసి వాగులో నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్నారని సమాచారం మేరకు పెట్రోలింగ్ సిబ్బంది తడకమళ్ళ గ్రామ శివారులోని స్మశాన వాటిక వద్దకు వెళ్లేసరికి ఒక ట్రాక్టర్ ట్రాలీ నిండా ఇసుక నింపుకొని మంగళవారం మిర్యాలగూడ వైపు వెళ్తూ ఉండగా ట్రాక్టర్ ను ఆపి ట్రాక్టర్ డ్రైవర్ వివరాలు, ట్రాక్టర్ నెంబర్లను సేకరించి స్వాదినం చేసుకున్నట్టు రూరల్ ఎస్ఐ ఎం. లక్ష్మయ్య తెలిపారు. ట్రాక్టర్ డ్రైవర్ ఉత్తర్ల గోపి తండ్రి వెంకటేశ్వర్లు గ్రామం కామేపల్లిగూడెం వేములపల్లి మండలం అని తెలిపారు. ట్రాక్టర్ నెంబరు టిఎస్ 05 యుఎఫ్ 5374, టిఎస్ 05 యుఎఫ్ 5375 ట్రాక్టర్ ను స్వాదినం చేసుకుని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి ట్రాక్టర్ డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.



## నాలుగు కార్మిక కోడ్ల అమలుకు కు వ్యతిరేకంగా

# 1 ఏప్రిల్‌ను బ్లాక్ డేగా పాటించండి

### సీఐటియు జిల్లా కార్యదర్శి ఎండి సలీమ్



**మిర్యాలగూడ మార్చి 31:-( ప్రభాత సూర్య):** నాలుగు కార్మిక కోడ్ల అమలు కోసం కేంద్ర రూల్స్ ను నోటిఫై చేసే రోజుగా కేంద్ర ప్రభుత్వం ముందుగా ప్రకటించిన ఏప్రిల్ 1ని బ్లాక్ డే గా పాటించాలని కేంద్ర కార్మిక సంఘాలు మరియు రంగాల స్వతంత్ర సమాఖ్యలు, సంఘాల వేదిక పిలుపులో భాగస్వామ్యం కావాలని సీఐటీయూ నల్గొండ జిల్లా కమిటీ కోరుతుంది. వ్యాపార సౌలభ్యం కోసం కార్మిక సంస్కరణ పేరుతో తీసుకువచ్చిన, కార్మికులకు వ్యతిరేకంగా, యజమానులకు అనుకూలంగా ఉన్న ఈ కార్మిక కోడ్ లను రద్దు చేయాలని సీఐటీయూ నిరంతరం పోరాడుతుందన్నారు. కార్మిక సంఘాలతో ఎలాంటి సంప్రదింపులు జరగలేదన్నారు. దేశంలోనూ కార్మిక వర్గం తీవ్రమైన దోపిడీకి వ్యతిరేకంగా 1926 ట్రేడ్ యూనియన్ల చట్టం ద్వారా యూనియన్ ఏర్పాటు హక్కులను చట్టబద్ధం చేసుకోగలిగామన్నారు. బ్రిటిష్ కాలంలో పూర్వీకుల కఠోర పోరాటం ద్వారా ఐదు చట్టాలను సాధించగలిగామని మిగిలిన అన్ని కేంద్ర చట్టాలు మొత్తం 44 స్వతంత్ర భారతదేశ పార్లమెంటు ద్వారా సాధించామని రాజ్యాంగంలో కార్మిక రంగాన్ని ఉమ్మడి జాబితాలో చేర్చినందున సుమారు 150 చట్టాలు రాష్ట్ర శాసనసభల ద్వారా సాధించబడ్డాయి. ఇవన్నీ స్వాతంత్ర్యానికి ముందు, తరువాత కార్మిక అనుకూల రాజకీయ శక్తుల మద్దతుతో ట్రేడ్ యూనియన్లు చేసిన పోరాటాల ద్వారా సాధించబడ్డాయన్నారు. కేంద్ర ప్రభుత్వంలోని ప్రస్తుత పాలక వర్గం ఈ కార్మిక కోడ్ల ద్వారా, కఠిన మార్పులతో వీటన్నింటినీ రద్దు చేయబోతోంది. ఈ కోడ్లలో యూనియన్ ఏర్పాటును మరింత కఠినతరం చేయడం, రిజిస్ట్రేషన్‌ను కష్టతరం చేయడం, డీ-రిజిస్ట్రేషన్ మరియు గుర్తింపు రద్దును సులభతరం చేయడం, యజమానుల ఉల్లంఘనలను నేరరహితం చేయడం, యూనియన్ల నాయకులపై శిక్షలను పెంచడం ద్వారా కార్మిక సంఘాల కార్యకలాపాలను నేరంగా పరిగణించడం, పని గంటల పరిమితిని అనిర్దిష్టంగా ఉంచి, యజమానులు, ప్రభుత్వం దానిని ఎంతైనా పొడిగించుకోవడానికి మార్గం సుగమం చేయడం, సమ్మె చేసే హక్కును ఆచరణాత్మకంగా అసాధ్యం చేయడం, నిర్ణీత కాల ఉద్యోగాన్ని సాధారణం చేయడం, ప్రస్తుత సామాజిక భద్రతా పథకాలను రద్దు చేయడం, సార్వత్రిక భద్రతా కవరేజీ అనే తప్పుడు వాదనకు విరుద్ధంగా సామాజిక భద్రతా కవరేజీ నుండి మరింత మందిని మినహాయించడం, భద్రతా ప్రమాణాలను తీవ్రంగా ఉల్లంఘించడం మరియు 17 విభిన్న రంగాల వారీ కార్మిక చట్టాలలో ఉన్న కనీస రంగ-నిర్దిష్ట భద్రతా బాధ్యతలను రద్దు చేయడం పట్ల ఏప్రిల్ ఒకటిన కార్యాలయాల్లో నల్ల బ్యాడ్జీలు, చేతులకు, నుదుటికి నల్ల పట్టీలు ధరించడం, భోజన విరామ సమయంలో నినాదాలతో నిరసనలు, సాధ్యమైన చోట ధర్నాలు, ఊరేగింపులు, సైకిల్, మోటార్ సైకిల్ ర్యాలీ లేదా ఇతర వినూత్న పద్ధతుల ద్వారా దీనిని పాటించాలని కోరారు.కష్టపడి సాధించుకున్న సంఘటితమయ్యే హక్కును, సామూహిక బేరసారాల హక్కును నిలుపుకోవడానికి, కార్మిక చట్టాల క్రోడీకరణ ద్వారా నిర్దేశించబడిన చట్టబద్ధమైన హక్కుల కోసం నిరసన తెలిపే, పోరాడే హక్కును నిర్ధారించడానికి, నిరసన కార్యక్రమానికి తమ మద్దతును అందించాలని ప్రజానీకానికి సీఐటీయు జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. కార్యక్రమంలో సీఐటియు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా సహాయ కార్యదర్శి రవినాయక్, జిల్లా నాయకులు తిరుపతి రామూర్తి, నాయకులు విష్ణు పాల్గొన్నారు

# మిర్యాలగూడ బస్టాండ్ ను నేటి అవసరాలకు అనుగుణంగా ఆధునికరిస్తాం: ఎమ్మెల్యే బి ఎల్ ఆర్





**మిర్యాలగూడ మార్చి 31:- (ప్రభాత సూర్య):** మిర్యాలగూడ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన మహాలక్ష్మి పథకం క్రింద 290 కోట్ల ఉచిత ప్రయాణాల ద్వారా 10వేల కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా రాష్ట్ర రవాణా సంస్థ ఆధ్వర్యంలో మంగళ వారం నిర్వహించిన శుభాకాంక్షలు కార్యక్రమంలో శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పాల్గొన్నారు. మహిళా ప్రయాణికులకు, సహకార సంఘం మహిళలకు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ఆర్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి మహిళల అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించడం ద్వారా నేడు మహిళలకు బడికి, గుడికి, హాస్పిటల్ కి ఎక్కడికి వెళ్ళాలి అన్నా ఆర్థిక ఇబ్బంది లేకుండా ధైర్యంగా ప్రయాణం చేస్తున్నారన్నారు. అదేవిధంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వడ్డీలేని రుణాలు అందించడమే కాక, వారికి పెట్రోల్ బంకులు , ఆర్టీసి బస్సులు అందజేసి వారికి అండగా నిలబడుతుందన్నారు. మహిళలు అందరూ ప్రజా ప్రభుత్వంతో కలిసి పనిచేస్తూ ఇందిరమ్మ రాజ్యం నిర్మాణంలో భాగస్వామ్యులు అవ్వాలని ఆయన అన్నారు. అదే విధంగా మిర్యాలగూడ బస్టాండ్ 50 ఏళ్ల చరిత్ర కలిగిన బస్టాండ్ లో ప్రస్తుతం పెరుగుతున్న ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని నూతన బస్టాండ్ నిర్మాణం చేయాలా లేక ఉన్న బస్టాండ్ ని ఆధునికరణ చేయించాలనేది ఇంజనీర్ల సలహాలు తీసుకొని ఎస్టిమేట్ సిద్ధం చేయనున్నట్టు తెలిపారు. అతి త్వరలో ఇది పూర్తి చేస్తామన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, కౌన్సిలర్ జావీద్, ఆర్టీసి అధికారులు, ఉద్యోగులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

# బౌరంపేటలో హైడ్రా బుల్డోజర్ల గర్జన!



### 150 ఫీట్ల ప్రధాన రహదారికి విముక్తి

### అక్రమంగా వెలసిన 10 దుకాణాలు నేలమట్టం

### ట్రాఫిక్ కష్టాలకు చెక్..
### హర్షం వ్యక్తం చేసిన స్థానికులు

**కుత్బుల్లాపూర్, మార్చి 31 (ప్రభాత సూర్య):** ప్రజా రహదారులను తమ జాగీరులా భావించి అక్రమాలకు పాల్పడుతున్న కబ్జాదారుల ఆటలను హైడ్రా అధికారులు సాగనివ్వడం లేదు. మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా దుండిగల్ -- గండిమైసమ్మ మండలం బౌరంపేటలో మంగళవారం హైడ్రా అధికారులు కొరడా ఝుళిపించారు. గండిమైసమ్మ-- మియాపూర్ 150 అడుగుల ప్రధాన రహదారిని ఆక్రమించి నిర్మించిన అక్రమ షెడ్లను నేలమట్టం చేశారు.బౌరంపేట గ్రామ పరిధిలోని ప్రధాన రహదారికి ఇరువైపులా ఓ వ్యక్తి అక్రమంగా స్థలాన్ని ఆక్రమించాడు. అక్కడ తాత్కాలికంగా 10 షెడ్లను నిర్మించి.. స్క్రాప్ తదితర వ్యాపారాలకు అద్దెకు ఇచ్చి దందా సాగిస్తున్నాడు. ఈ ఆక్రమణల కారణంగా రోడ్డు ఇరుకుగా మారి నిత్యం తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుండటంతో.. వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిపై ఫిర్యాదులు అందు కున్న హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఆక్రమణల వల్లే ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని నిర్ధారించారు. వెంటనే ఆ షాపుల నిర్వాహకులకు రెండు నెలల క్రితమే నోటీసులు జారీ చేసి, ఖాళీ చేయాలని స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. గడువు ముగియడంతో మంగళవారం రంగంలోకి దిగిన అధికారులు.. రహదారిని అనుకుని ఉన్న 10 అక్రమ షెడ్లను పూర్తిగా తొలగించారు. దీంతో ఇన్నాళ్లు నరకప్రాయంగా మారిన ట్రాఫిక్ కష్టాలు తీరడంతో.. హైడ్రా అధికారుల యాక్షన్‌పై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## గిగ్ వర్కర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు

### దేశంలోనే తొలిసారి: ఆలేటి అనిల్



**ఆలేరు. మార్చి 31, ప్రభాత సూర్య:** రాష్ట్రంలో గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు ఐ ఎన్ టి యు సి యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ఆలేటి అనిల్ తెలిపారు. దేశంలోనే తొలిసారిగా గిగ్ వర్కర్లకు ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం గొప్ప ముందడుగని ఆయన అభివర్ణించారు. ఈ నిర్ణయం ద్వారా డెలివరీ బాయ్స్, క్యాబ్ డ్రైవర్లు, ఫ్రీలాన్సర్లు వంటి అనధికార రంగంలో పనిచేసే వేలాది కార్మికులకు భద్రత, సంక్షేమం లభిస్తుందని చెప్పారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం సబ్బండ కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా పలు సంస్కరణలు చేపడుతోందని ఆలేటి అనిల్ పేర్కొన్నారు. గిగ్ వర్కర్ల సమస్యలను గుర్తించి వారికి బీమా, పెన్షన్, ఆరోగ్య సేవలు వంటి ప్రయోజనాలు అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.ఇప్పటి వరకు గిగ్ వర్కర్లు అనధికార రంగంలో ఉండి సరైన రక్షణ లేక ఇబ్బందులు పడుతున్నారని, ఈ బోర్డు ఏర్పాటుతో వారికి గుర్తింపు, హక్కులు, భద్రత కలుగుతాయని ఆయన అన్నారు. ఈ నిర్ణయం దేశానికి మార్గదర్శకంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం కార్మిక వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తామని ఆలేటి అనిల్ స్పష్టం చేశారు.

# మహిళలకు రక్షణ కరువైన బిజెపి పాలిత రాష్ట్రాలు

## యాదాద్రి భువనగిరి జిల్లా మహిళ అధ్యక్షురాలు నీలం పద్మ వెంకటస్వామి...





**ఆలేరు మార్చి 31 ప్రభాత సూర్య... :** ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కాలంబ మరియు రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణక్క ఆదేశాల మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నీలం పద్మ మాట్లాడుతూ బిజెపి మంత్రులు మాజీ మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజ్వల్ రేవన్న లాంటి మూర్ఖుల వలన ఎన్నో కుటుంబాలు ఆశువులు భాషాయాని కేంద్ర యూనియన్ పెట్రోలియం గ్యాస్ మంత్రి హర్దీప్ సింగ్ పూరి లాంటి కీచకుల వలన రేపిస్టు జెఫ్రీ ఎక్స్టెన్ తో హర్దీప్ సింగ్ పూరి లాంటివారు చిన్నారులను లైంగికంగా, శారీరకంగా మానసికంగా వేధింపులకు గురి చేశారని వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి వారికి దేశప్రధాని నరేంద్ర మోడీ మద్దతు ఇవ్వడం సిగ్గుచేటని విమర్శిం చారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వ పాలిత ప్రాంతాల లోనే మహిళలకు మరియు బాలికలకు రక్షణ కరువైంది అన్నారు. బిజెపి కి చెందిన 44 మంది ఎంపీలు మరియు ఎమ్మెల్యేలు మహిళల పైన అత్యాచార లైంగిక వేధింపుల కేసులో ఉన్నారని వారు అన్నారు. ఈ విషయంలో బిజెపి ప్రభుత్వంలోని మహిళా మంత్రులు కూడా ఎందుకు మౌనంగా ఉన్నారని అన్నారు. గోవాలో బిజెపి కౌన్సిలర్ కొడుకు బాలికలను అత్యాచారానికి గురిచేసిన కేసు, మహారాష్ట్రలో 58 మంది మహిళలను అత్యాచారానికి గురిచేసిన అశోక్ కరత్ కేసు. ఉత్తరాఖండ్ అంకిత బండారి హత్య కేసు, హిమాచల్ ప్రదేశ్ లో ఒక ఎమ్మెల్యే మైనర్ బాలికపై హత్యాచారానికి పాల్పడిన కేసు, హర్యానా మహిళ కోచ్ ను వేధింపులకు గురిచేసిన సందీప్ సింగ్, అలాగే కుల్దీప్ సింగ్. ఇలా ఎన్నో ఆరోపణలు ఎదుర్కొంటున్న బిజెపి పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేల పైన వెంటనే చట్టపరమైన చర్యలను తీసుకోవాలని మా మహిళా కాంగ్రెస్ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. బేటి పడావో బేటి బచావో అన్న మోదీ మీ పాలనలో మహిళలకు మరియు బాలికలకు రక్షణ ఎక్కడ ఉంది అని నిలదీశారు. ఇప్పటికైనా మోడీ చిత్తశుద్ధి ఉన్నట్లయితే ముందు బాధితులకు న్యాయం చేయాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధితులకు న్యాయం దొరికే వరకు దేశవ్యాప్తంగా మహిళా కాంగ్రెస్ తరపున మా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కృష్ణవేణి. బ్లాక్ ప్రెసిడెంట్స్ సుధా నాగలక్ష్మి వినోద. మండల ప్రెసిడెంట్స్. టౌన్ ప్రెసిడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హక్కుల సాధనకై భారత చైతన్య యువజన పార్టీ ఉధృతం చేస్తాం – తీగల అశోక్ కుమార్

**నల్గొండ ప్రభాత సూర్య :** బీసీల డిమాండ్ల పై ప్రభుత్వం హక్కుల సాధన కోసం బీసీవై పార్టీ పోరాటం ఉధృతం చేస్తామని బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ఐక్యతే సామాజిక న్యాయ సాధనకు బలమైన ఆయుధమని భారత చైతన్య యువజన పార్టీ పిలుపునిస్తోంది. బీసీల హక్కుల కోసం జరుగుతున్న ఈ ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు, సంఘాలు, జేఏసీలు, కుల సంఘాలు పార్టీలకు అతీతంగా మద్దతు తెలపాలని బీసీవై పార్టీ తెలంగాణ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సభ్యుడు తీగల అశోక్ కుమార్ విజ్ఞప్తి చేశారు. గత నెల 22న విజయవాడలో బీసీవై పార్టీ జాతీయ అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన బీసీ సింహగర్జన మహాసభ లో ప్రకటించిన ఐదు కీలక డిమాండ్లపై ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం తీవ్ర ఆవేదన కలిగిస్తోంది. ప్రజాస్వామ్య పద్ధతిలో ముఖ్యమంత్రులు, మంత్రులు, ఎమ్మెల్యేలు, పార్లమెంట్ సభ్యులు, జిల్లా కలెక్టర్లకు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ సభ ముగిసి 40 రోజులు గడిచినా ప్రభుత్వం స్పందించకపోవడం విచారకరం అని పేర్కొన్నారు.

**బీసీవై పార్టీ ప్రధాన డిమాండ్లు**

- బీసీ రక్షణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలి.
- రాజధాని ప్రాంతంలో బీసీలకు 1000 ఎకరాల భూమి కేటాయించాలి,
- రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర కులగణన చేపట్టాలి,
- విద్య, ఉద్యోగాలు, స్థానిక సంస్థల్లో బీసీలకు 44% రిజర్వేషన్లు కల్పించాలి,
- బీసీ కార్పొరేషన్లకు వెంటనే నిధులు విడుదల చేయాలి
- బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధి కోసం బోడె రామచంద్ర యాదవ్ అనేక సంవత్సరాలుగా నిరంతరం పోరాటం చేస్తున్నారు. బడుగు, బలహీన వర్గాలకు సంబంధించిన సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందారు. గతంలో ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను గుర్తుచేస్తూ వాటిని అమలు చేయాలని ప్రశ్నిస్తున్నా, ప్రభుత్వం మాత్రం స్పందించకపోవడం బాధాకరం.
- బీసీవై పార్టీ ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ మరియు బీసీ వర్గాల ఐక్యత కోసం కృషి చేస్తూ, వారి హక్కుల సాధన కోసం ఈ ఉద్యమాన్ని మరింత విస్తరించడానికి సిద్ధంగా ఉంది. సమాజంలో సమానత్వం సాధించడానికి ఈ పోరాటం అవసరమని, బహుజన శక్తిని ఐక్యం చేసి ప్రజల స్వరాన్ని బలంగా వినిపించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది.



**ఆమరణ నిరాహార దీక్ష చారిత్రాత్మక నిర్ణయం**

ముందుగా ప్రకటించినట్లుగా, బోడె రామచంద్ర యాదవ్ ఏప్రిల్ 11న విజయవాడలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నారు. బీసీల హక్కుల సాధన కోసం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని పార్టీ పేర్కొంది. తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా బీసీల భవిష్యత్తు, రాజకీయ సాధికారత కోసం ఈ దీక్షకు శ్రీకారం చుట్టడం గొప్ప సంకల్పానికి నిదర్శనం.

**ఉద్యమం మరింత ఉధృతం...**

ఈ ఉద్యమానికి విస్తృత మద్దతు లభిస్తున్న నేపథ్యంలో, ప్రభుత్వం తక్షణమే స్పందించి డిమాండ్లపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని బీసీవై పార్టీ డిమాండ్ చేస్తోంది. లేకపోతే ఈ పోరాటాన్ని మరింత ఉగ్రరూపంలో కొనసాగిస్తామని హెచ్చరించింది. ఇప్పుడు కాకపోతే మళ్లీ ఎప్పుడు అనే నినాదంతో ప్రతి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గం ఐక్యంగా ముందుకు రావాలని, తమ హక్కుల సాధన కోసం ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని బీసీవై పార్టీ పిలుపునిస్తోంది అని తెలిపారు.



# ట్యాంక్ బండ్ శివకు 5లక్షల ఆర్థిక సాయం

## అందచేసిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్:ట్యాంక్ బండ్ శివకు ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సాయం అందించారు. కుటుంబానికి రూ. 5 లక్షలు ఆర్థికసాయంతో పాటు అతని కుమారుడు వేణుమాధవ్ కు హోం గార్డు ఉద్యోగ నియామకపత్రం అందజేసారు. ట్యాంక్ బండ్ పై ఎంతో మంది ప్రాణాలను కాపాడిన శివ గురించి ఇటీవల ముఖ్యమంత్రి దృష్టికి చేరింది. ట్యాంక్ బండ్ శివ దీన పరిస్థితిని అర్థం చేసుకున్న సిఎం అతడిని ఆదుకోవడానికి నిర్ణయించారు. ఉపాధి లేక కుటుంబ పోషణ భారమై ఇబ్బందులు పడుతున్న ట్యాంక్ బండ్ శివకు ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించారు. ట్యాంక్ బండ్ శివకు అవసరమైన సాయం అందించాలని కొద్ది రోజుల క్రితం అధికారులను ఆదేశించారు.

# పదో తరగతి ఉత్తీర్ణతలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుదాం

**మున్సిపల్ చైర్ పర్సన్ ను సన్మానించిన ట్రస్మా...**

**మండల విద్యాధికారి ఈ గురువారావు**



**చౌటుప్పల్,మార్చి 31, ప్రభాత సూర్య :** పదవ తరగతి ఉత్తీర్ణతలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపుదామని చౌటుప్పల్ ఎంఈఓ గురువారావు అన్నారు. మంగళవారం చౌటుప్పల్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో ట్రస్మా చౌటుప్పల్ డివిజన్ సమావేశాల్లో చౌటుప్పల్ మండల్ ఎంఈఓ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ... ఈ సంవత్సరము 10వ తరగతి ఉత్తీర్ణతను యాదాద్రి జిల్లాని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలుపుదామని పాఠశాల యాజమాన్యాలకు తెలిపారు. అనంతరం ఈ సమావేశంలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పాలకూర్ల వెంకటేష్ పాల్గొని మాట్లాడుతూ... ప్రైవేటు విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలకు పాటించి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో చౌటుప్పల్ మున్సిపాలిటీ నూతన చైర్ పర్సన్ పావని రమేష్ లను ట్రస్మా సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి శ్రీరాములు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కెవి కృష్ణారావు, జిల్లా గౌరవ అధ్యక్షులు మెరుగు మధు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తండా కృష్ణంరాజు, మంజుల, షాహిదా బేగం, కే కృష్ణారావు, మూర్తి, శ్రీనివాస్, భాస్కరాచారి, షమీమ్, కృష్ణారావు, కోటేశ్వరరావు, గోపాల్ రెడ్డి, చిన్నపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# మహాలక్ష్మి పథకం ఆర్టీసీకి ప్రాణ వాయువు

**మహిళ ప్రయాణికులకు రూ.10,000 వేల కోట్ల రూపాయలు ఆదా**

**కూకట్ పల్లి డిపో మేనేజర్ హరి, కళాశాల ప్రధానోపాధ్యాయురాలు చందన**



**కూకట్ పల్లి, మార్చి 31 (ప్రభాత సూర్య) :** మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళలకు రూ. 10,000 వేల కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని కూకట్ పల్లి డిపో మేనేజర్ హరి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయురాలు చందనలు అన్నారు. మంగళవారం టీజీఎస్ఆర్టీసీ కూకట్ పల్లి డిపో జరిగిన సమావేశానికి కూకట్ పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానోపాధ్యాయురాలు చందన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ పథకాన్ని మహిళా సాధికారతకు ఉత్తమ మార్గంగా అభినందించారు. రెగ్యులర్ గా వివిధ మార్గాలలో ప్రయాణిస్తున్న ఐదుగురు మహిళా ప్రయాణికులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి డిపో మేనేజర్ డి. హరి మాట్లడుతు మహా లక్ష్మి పథకం ఆర్టీసీకి ప్రాణ వాయువులాంటిధని, ప్రభుత్వానికి కూడ మంచి పేరు తేంచి పెట్టిందని అన్నారు.. ఈ పథకం మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాడుతుంధని తెలియజేసినారు. ప్రజాపాలన ప్రజా పరిరక్షణ పథకంలో భాగంగా ఏఐఎన్యు వైద్య బృందంచె టీజీఎస్ఆర్టీసీ ,కేపీ డిపో ఉద్యోగులకు వైద్య పరీక్షలు నిర్వహిచారు. వైద్య బృందం ఆరోగ్య చిట్కాలు, వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలోఅసిస్టెంట్ ఇంజనీర్ బాలరాజు, కుకట్పల్లి టీమ్ సభ్యులు పాల్గొన్నారు.

# స్వయం ఉపాధికై ఎస్సి కార్పొరేషన్ లో దరఖాస్తు చేసుకోవాలి : కమీషనర్ శ్రీనివాస్



**మిర్యాలగూడ మార్చి 31:-( ప్రభాత సూర్య):** షెడ్యూల్డ్ కులాల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలలో భాగంగా జిల్లా షెడ్యూల్డ్ కులాల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో అర్హులైన అభ్యర్థుల నుండి ఆహ్వానించిన దరఖాస్తుల సమర్ పించే గడవు ఏప్రిల్ 8 వరకు పొడిగించినట్లు మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాసు తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లాలోని ఎస్సీ కార్యాచరణ ప్రణాళిక 2025 -26 సంవత్సరంలో అమలులో భాగంగా వివిధ స్వయం ఉపాధి పథకాల కింద అర్హులైన అభ్యర్థులు నిర్ణీత పోర్టల్ ద్వారా అంతర్జాల దరఖాస్తుల సమర్పణకు గడువు పొడిగించినందున అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు

# వివాదాస్పద భూమిపై ఆర్డిఓ విచారణ



**మర్రిగూడ మార్చ్ 31 ప్రభాత సూర్య :** మర్రిగూడ మండలంలో ని సర్వేనెంబర్ 5 లో ఉన్న వివాదాస్పద భూమిపై ఇరువర్గాల ఫిర్యాదు మేరకు చండూరు ఆర్డిఓ శ్రీదేవి మంగళవారం విచారణ చేపట్టారు భూమిని పూర్తిగా పరిశీలించి అనంతరం, ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించి, తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై మునగాల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బందోబస్తుఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ శ్రీనివాస్, మండల సర్వేయర్, ఆర్ఐ పాండురంగారెడ్డి, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు



# 2నుంచి గ్రామసభల నిర్వహణ

## కొత్త పథకాలపై ప్రజలకు అవగాహన

## కలెక్టర్లతో సిఎస్ వీడియో కాన్ఫరెన్స్



హైదరాబాద్,మార్చి31:ఏప్రిల్ 2 నుంచి గ్రామ సభలు, వార్డు సభలను కచ్చితంగా నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ సభలను పారదర్శకంగా నిర్వహించాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక అమలు, పురోగతిపై మంగళవారం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో రామకృష్ణారావు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే తెలియజేసిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ప్రకారం ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో ప్రజలు అధికంగా పాల్గొనేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర బడ్జెట్‌లో ప్రకటించిన కొత్త పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సభల సందర్భంగా లబ్దిదారుల అభిప్రాయాలను సేకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఫీల్డ్ స్థాయిలో అమలు, ప్రజల భాగస్వామ్యం, విభాగాల మధ్య సమన్వయం ఎంతో కీలకమని సిఎస్ పునరుద్ఘాటించారు. కార్యక్రమాన్ని ప్రణాళికాబద్ధంగా సక్రమంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్లను కోరారు.అనంతరం ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ గ్రామ సభలలో అనుసరించాల్సిన కార్యకలాపాల క్రమాన్ని కలెక్టర్లకు వివరించారు. అన్ని జిల్లాల్లో సమావేశాలు ఒకే విధంగా, సమర్థవంతంగా జరగేందుకు నిర్మిత అజెండాను ఆయన వివరించారు. కాగా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ / అర్బన్ డెవలప్‌మెంట్ కార్యదర్శి టి.కె. శ్రీదేవి మాట్లాడుతూ వార్డు సభల సందర్భంగా 100 శాతం పన్ను వసూళ్లు సాధించిన మున్సిపల్ సిబ్బందిని సత్కరించాలని సూచించారు. ఇది పట్టణ పాలనలో ఉత్తమ పనితీరును గుర్తించి ప్రోత్సహించడానికి చేపట్టిన చర్య అని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి క్రిస్టినా జోంగ్తు ప్రసంగిస్తూ ఏప్రిల్ 6 నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న హెల్త్ వీక్ గురించి కలెక్టర్లకు వివరించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలను నిర్వహించి ప్రజారోగ్యాన్ని మెరుగుపరచడంపై దృష్టి సారించాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ప్రధాన కార్యదర్శి శ్రీధర్, ఇతర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

# ప్రగతి మహిళా కళాశాల 2026 -బయోస్కోప్

## ఫైనల్ ఇయర్ విద్యార్థినులు కళాశాల వీడి వెళుతున్నందుకు విచారాన్ని వ్యక్తం

## ఉపాధ్యాయులు ఇచ్చిన ఉత్సాహంతో జీవితంలో ముందుకెళ్తాం

## విద్యార్థుల అభివృద్ధి లక్ష్యంగా కళాశాల ప్రగతి లక్ష్యంగా ముందుకెళ్తాం

## కళాశాల డైరెక్టర్, సెక్రటరీ రవీంద్రరావు







**కూకట్ పల్లి, మార్చి 31 (ప్రభాత సూర్య) :** ప్రగతి డిగ్రీ మహిళా కళాశాల వివేకానంద నగర్ విద్యార్థులు 'బయోస్కోప్ మంగళవారం ఎంతో ఘనంగా జరుపుకున్నారు. ఈ వేడుకలు గాజులరామారం లోని సత్య గౌరీ కన్వెషన్ లో ఉదయం నుండి సాయంత్రం వరకు ఎన్నో కార్యక్రమాలు ప్రదర్శించి సందడి చేశారు. ఫైనల్ ఇయర్ విద్యార్థినులు కళాశాల విడి వెళుతున్నందుకు విచారాన్ని వ్యక్తం చేసినప్పటికీ మూడు సంవత్సరాల కాలంలో కళాశాల నుండి, అధ్యాపకుల నుండి ఎంతో నేర్చుకున్నానుని, ఆ ఉత్సాహంతో జివితంలో ముందడుగులు వేస్తానని చెప్పారు. ఈ వేడుకలకు కళాశాల ప్రెసిడెంట్ రంగా రావు, సెక్రటరీ ం డైరక్టర్ రవీందర్రావు, కళాశాల ప్రిన్సిపల్ అమారాధ శాస్త్రి, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ హిమబిందు పాల్గొని తమ అమూల్య అభిప్రాయాలను తెలిపారు. అనంతరం ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ శ్రీధరరావు, ఎగ్జిక్యూటివ్ మెంబరీ, డైర్బర్స్, ఆత్మీయ అతిదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరక్టర్ ం సెక్రటరీ రవీంద్ర రావు మాట్లాడుతూ విద్యార్థియలకు అవసరమైన అన్ని నపతులు లాబ్స్, డిజిటర్ బోర్డులు, ప్రవేశపెడ్తూ విద్యార్థుల అభివృద్దే ధ్యేయంగా, కళాశాల ప్రగతే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రిల్సిపల్ అనూరాధా శాస్త్రి మహిళలు ఇండింపెండెంట్ గా ఉండవల్సిన కాలం ఇవీ అనీ, చదువును నిర్లక్ష్యం చేయవద్దని చెప్తూ 2025-26 వార్షిక నివేదికను తెలియ జేశారు. యాజమాన్య సహకారంతో కళాశాల అధ్యాపకుల టీమ్ తో మరింత ముందుకు తీసుకు వెళతామని చెప్పారు. ఇమెంట్ లో విద్యార్థి మలు అర్హత సాధించారని విద్యార్థినులు పాల్గొన్ని సంతాపాన్ని వ్యక్తం చేశారు. డిగ్రీ ఫైనల్ ఇయర్ లోని ప్రతి గ్రూప్ నుండి "బెస్ట్ స్టూడెంట్ ' అవార్డు కూడా ఈసందర్భంగా విద్యార్థినులకు అందజేశారు! ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, భీమ్ ఓరి యంటడ్ కార్యక్రమాలు, రీమిన్స్, డాలు, 'మిపతి' ఆఉరు మరిపీజినీ' రావు ఆకట్టు కున్నాయి. ఈ వేడుకకు శ్రీనివాస, వాణి ప్రత్యేక ఆహ్వానితులుగా నిచ్చేసి కార్యక్రమాలను ఆద్యంతం తిలకించారు.

# కుక్కలు కరిస్తే మందు దొరకని దుస్థితి

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇంజెక్షన్ల కొరతపై తీవ్ర ఆందోళన

## జిల్లా ఆసుపత్రుల్లో కూడా యాంటీ రేబీస్ ఇంజెక్షన్ లభ్యం కాదు... ప్రాణాలతో ఆటలు?





**ఆలేరు, మార్చి 31: ప్రభాత సూర్య:** ఆలేరు మండలంలో ప్రభుత్వ వైద్య సేవల దయనీయ పరిస్థితి మరోసారి వెలుగులోకి వచ్చింది. కుక్కలు, కోతులు కరిచిన బాధితులకు అత్యవస రంగా అందాల్సిన యాంటీ రేబీస్ ఇంజెక్షన్లు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో లేకపోవడం ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మంగళవారం ఆలేరు బస్టాండ్ సమీపంలో కొండ్రోజు శిరీష (37) అనే మహిళపై వీధి కుక్క దాడి చేసితీవ్రంగాగాయపరిచింది.గాయపడిన ఆమెను కుటుంబ సభ్యులు వెంటనే ఆలేరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ అవసరమైన యాంటీ రేబీస్ ఇంజెక్షన్ లేకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది.అక్కడి నుంచి బాధితురాలిని యాదాద్రి భువనగిరి జిల్లా ఆసుపత్రికి తరలించినప్పటికీ అక్కడ కూడా ఇంజెక్షన్ అందుబాటులో లేకపోవడం మరింత ఆందోళనకు గురిచేసింది. పరిస్థితి విషమించడంతో చివరకు బీబీనగర్‌లోని ఎయిమ్స్ ఆసుపత్రికి, అనంతరం ప్రైవేట్ కోరేంటి ఆసుపత్రికి తరలించగా అక్కడే చికిత్స లభించింది.సమయానికి చికిత్స అందకపోవడంతో బాధితురాలు మరియు కుటుంబ సభ్యులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ప్రాణాంతకమైన రేబీస్ వంటి వ్యాధులను నివారించడానికి అత్యవసరమైన వ్యాక్సిన్లు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందుబాటులో లేకపోవడం ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారింది.గ్రామీణ ప్రాంతాల్లో ఈ సమస్య మరింత తీవ్రమైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుక్కలు, కోతుల దాడులు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో తక్షణ చికిత్స అందకపోతే ప్రమాదం మరింత పెరుగుతుందని హెచ్చరిస్తున్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీస సదుపాయాలు లేకపోవడం ఆరోగ్య శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు మండిపడుతున్నారు. చికిత్స కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సి రావడం వల్ల ఆర్థిక భారం కూడా పెరుగుతోందని పేర్కొంటు న్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో యాంటీ రేబీస్ వ్యాక్సిన్, ఇమ్యూనోగ్లోబులిన్ వంటి అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని బాధితులు, ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు సంస్కారం పెంపొందించుకోవాలి..



## పాఠశాల నూతన భవనానికి శంకుస్థాపన

## నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

**ప్రభాత సూర్య నర్సాపూర్ మార్చి 31:** విద్యార్థులు చదువుతో పాటు సంస్కారం కూడా పెంపొందించుకోవాలని ,శ్రద్ధగా చదువుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ గ్రామంలో మంగళవారం నూతన పాఠశాల భవనానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు సంస్కారం పెంపొందించుకోవాలని,శ్రద్ధగా చదువుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.త ద్వారా విద్యార్థి భవిషత్తు బంగారు భవిషత్తు అవుతుందని ఆమె అన్నారు. ఓ షాట్ సంస్థ 80 లక్షలతో ఐదు తరగతి గదులను నిర్మిస్తున్నందుకు ఆ సంస్థ కు ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అభినందనలు తెలిపారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కొత్త తరగతి గదులు ఎంతో అవసరమని ఆమె గుర్తు చేశారు. పాఠశాల నూతన భవనం నిర్మాణం తర్వాత విద్యార్థులకు మరింత సౌకర్యంగా ఉంటుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు.విద్యార్థుల భవిషత్తు ను దృష్టిలో ఉంచుకొని వారికి అవసరమైన మౌలిక వసతులు మెరుగు పర్చడం కొరకు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించా రు.ప్రతివిద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడంకోసం ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి సూచించారు.విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం ఎంతో అవసరమని ఆమె స్పష్టం చేశారు. ఓ షాట్ సంస్థ గతంలో కూడా మండలంలోని సిరిపురం గ్రామంలో పాఠశాల భవనం నిర్మించినట్లు ఆమె గుర్తుచేశారు.నర్సాపూర్ నియోజకవర్గం వెనుకబడి ఉన్నందున మా ప్రాంతానికి ఓ సెట్ సంస్థ ఇంకా కొన్ని గ్రామాలకు పాఠశాల భవనాలు నిర్మించి తగు వసతులు కల్పించాలని వారికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్తానిక సర్పంచి సంగీత నర్సింలు,ఉప సర్పంచి పటేల్ శేఖర్ గౌడ్,మాజీ ఎంపీ పి వావిలాల నర్సింలు, వార్డ్ మెంబర్లు మహమ్మద్ గౌస్, శ్రావణ్ , కొన్యాల శీను, రవి, యాదమ్మ, యాదయ్య,యువనాయకుడు తుమ్మల పల్లి కిషోర్,నాయకులు అరిగేసాయి,,శ్రీకాంత్,వీరేందర్, సాజిద్, ఇబ్రాహీం, అతిక్ ఖాన్ ఉపాధ్యాయులు ఓ సెట్ సంస్థ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణలో ఒక్కసారిగా మారిన వాతావరణం

## పలుచోట్ల వర్షం కురిసే అవకాశం ఉందని సూచన

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. అల్పపీడన ప్రభావంతో తెలంగాణలోని పలు జిల్లాల్లో అకాల వర్షాలు కురుస్తున్నాయి. గత రెండు రోజులుగా ఎండలు, వర్షాలతో కూడిన భిన్నమైన వాతావరణం ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. హైదరాబాద్ లో వర్షం అవకాశం ఉంది. ఇబ్రహీంపట్నం, బి.ఎన్.రెడ్డి నగర్, మీర్‌పేట్, బాలాపూర్, చంద్రాయణగుట్ట, ఎల్బీనగర్, సరూర్ నగర్, వనస్థలిపురం, హయత్ నగర్, ఉప్పల్,నాగోల్ ఏరియాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.మార్చి 31న ఉదయం నుంచే కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజాంబాద్, కరీంనగర్, జగిత్యాల, యాదాద్రి భువనగిరి జిల్లాల్లో ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తోంది. ఆకాశం మేఘావృతమై ఉండటంతో పగటిపూట కూడా చీకట్లు అలుముకున్నాయి. రాబోయే 4 రోజుల పాటు రాష్ట్రంలో ఇదే పరిస్థితి కొనసాగనుంది. గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, కొన్ని చోట్ల వడగళ్ల వాన పడే ప్రమాదం ఉందని అధికారులు తెలిపారు. ఉష్ణోగ్రతల్లో పెద్దగా మార్పు ఉండకపోయినా గాలిలో తేమ పెరగనుంది. అయితే ఈ అకాల వర్షాలు అన్నదాతలకు కన్నీరు మిగిలిస్తున్నాయి. కోతకు సిద్ధంగా ఉన్న మామిడి పంట ఈదురు గాలుల వల్ల నేలపాలయ్యే ప్రమాదం ఉంది.

# విద్యుత్ షాక్‌తో తల్లి మృతి..అనాథలైన ముగ్గురు పిల్లలు

మంచిర్యాల,మార్చి31: చెన్నూర్ మండలంలోని కొమ్మెర గ్రామంలో తీరని విషాదం నెలకొంది. సోమవారం దురదృష్టకర విద్యుత్ ప్రమాదం ఒక నిరుపేద కుటుంబాన్ని రోడ్డున పడేసింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జ్యోతి అనే మహిళ ఉదయం సమయంలో ఉతికిన బట్టలు ఆరవేస్తుండగా, ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురయ్యారు. కరెంట్ షాక్ బలంగా తగలడంతో ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కళ్లముందే తల్లి ప్రాణాలు విడవడం చూసి ఆ కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

# పసుపు రైతులకు ప్రభుత్వం భరోసా

### తడిసిన పసుపు కొనుగోళ్లకు నిర్ణయం

### మార్కెట్‌యార్డు అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

హైదరాబాద్: పసుపు రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తేమ కలిగిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేస్తామన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దన్నారు. రైతులను ఇబ్బంది పెడితే మార్కెట్ అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిజామాబాద్ మార్కెట్‌కు పసుపు భారీగా వస్తోంది. 1,500 టార్పాలిన్ల పంపిణీ కోసం బిడ్డింగ్ పూర్తి చేశాం. పసుపు కొనుగోళ్లు వేగంగా చేపట్టాలని అధికారులను ఆదేశించాం. మేలు రకం పసుపు పంటకు ప్రభుత్వం ఖరారు చేసిన ధర చెల్లిస్తున్నాం. రైతులకు చెల్లింపులు సక్రమంగా జరగాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశాం అని తుమ్మల



పేర్కొన్నారు. మంగళవారం నాడు మీడియాతో మాట్లాడిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు...ఈ మేరకు పసుపు రైతులకు ఊరటనిస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. అకాల వర్షాలతో పసుపు పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పూర్తి అండగా ఉంటుందని చెప్పారు. తడిసిన పసుపును కోతలు లేకుండా కొనుగోలు చేయాలని మంత్రి తుమ్మల ఆదేశించారు. తేమ పేరుతో రైతులను ఇబ్బంది పెట్టొద్దని అధికారులను హెచ్చరించారు. మార్కెట్ యార్డు అధికారులు రైతులను ఇబ్బంది పెడితే.. కఠిన చర్యలు తీసుకుంటామంటూ మంత్రి తుమ్మల వార్నింగ్ ఇచ్చారు. . నిజామాబాద్ మార్కెట్‌కు భారీగా పసుపు వచ్చిందన్నారు. 4,500 కుప్పలు (27,400 బస్తాలు) యార్డుకు చేరిందన్నారు. 500 కుప్పలు బహిరంగ ప్రదేశాల్లో నిల్వ ఉందని చెప్పిన మంత్రి.. పసుపు రక్షణకు 1,500 టార్పాలిన్‌లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. గాలులు, వర్షాలతో 70 – 80 కుప్పలు తడిశాయన్నారు. దీని కారణంగా దాదాపు 40 మంది రైతులకు నష్టం వాటిల్లిందన్నారు. తడిసిన పసుపును పూర్తి తూకంతో కొనుగోలు చేయాలని మార్కెట్ యార్డ్ అధికారులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు.

## బెంగాలీలను బిజెపి అవమానం చేస్తోంది

మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు. బీజేపీని 'అనాగరిక' పార్టీగా అభివర్ణించారు. దేశంలోని బెంగాలీ మాట్లాడే వలస కార్మికులను టార్గెట్ చేస్తున్నారని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో వారిని వేధింపులు, అవమానాలకు గురిచేస్తున్నారని ఆరోపించారు. బాంకురాలో మంగళవారంనాడు జరిగిన ఎన్నికల ప్రచార సభలో మమతా బెనర్జీ ప్రసంగించారు. టీఎంసీ అభ్యర్థులు ఎవరనేది కాకుండా తన నాయకత్వాన్ని మాత్రమే చూడాలని ఈ సందర్భంగా ఓటర్లను మమతాబెనర్జీ కోరారు. 294 నియోజకవర్గాల్లోనే తననే అభ్యర్థిగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఓటర్ల జాబితాలో అవకతలను ప్రధానంగా ఆమె తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ, ఒకేరోజు 30,000 అప్లికేషన్లు దాఖలైనట్టు పార్టీ నేత అభిషేక్ బెనర్జీ వద్ద సమాచారం ఉందని తెలిపారు. బెంగాల్ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసేందుకు బీహార్, రాజస్థాన్, హర్యానా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి ఓటర్లను బీజేపీ దిగుమతి చేసుకునేందుకు ప్రయత్నాలు సాగిస్తోందని ఆరోపించారు. 'బీహార్‌లో చేసినట్టుగానే రైల్వేలను ఉపయోగించుకుని బయట ప్రాంతాల నుంచి ఓటర్లను రప్పించేందుకు బీజేపీ ప్లాన్ చేస్తోంది' అని అన్నారు. భారత ఎన్నికల కమిషన్‌పై మమతా బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. బీజేపీ చెప్పినట్టు ఈసీఐ నడుచుకుంటోందని, బీజేపీ-ఈసీ కలిసి ప్రజాస్వామిక, రాజ్యాంగ హక్కులను ఊడలాక్కుంటాయని ఆరోపించారు. ఓటర్ల లిస్ట్‌లో కొందరిని టా÷-గ్గ÷ట్ చేసి తొలగించడం, మరికొందరిని జాబితాలో చేర్చడం జరుగుతోందన్నారు. తప్పుడు ఫారం-6 అప్లికేషన్లతో బీహార్ ఓటర్ల జాబితాలో చేరేందుకు ప్రయత్నించిన పలువురు బీజేపీ కార్యకర్తలు పట్టుబడినట్టు చెప్పారు. ఇది కేవలం ఓటర్ల హైజాకింగ్ కిందకే వస్తుందన్నారు. చట్టబద్ధత కలిగిన 60 లక్షల అప్లికేషన్లు ఇప్పటికే పెండింగ్‌లోనే ఉన్నాయని అన్నారు. బల్క్ ఎంట్రీలను మాత్రం ఫాస్ట్ ట్రాక్ చేస్తున్నారని అన్నారు. ఇదెంతమాత్రం రొటీన్ పక్రియ కాదని, స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు నిర్వహించడంపై జరుగుతున్న దాడి అని విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే బెంగాల్‌లో మాంసాహారంపై నిషేధం విధిస్తుందని, దొడ్డిదారిన ఎన్ఆర్‌సీ తీసుకువచ్చే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. సాంస్కృతిక ఆంక్షలు, వివాదాస్పద విధానాలు అవలంబిస్తోదని అన్నారు.

## పిఆర్సీ,డిఎలు విడుదల చేయాలి

### లేకుంటే టెన్త్ స్పాట్ బహిష్కరిస్తాం

### పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భిక్షంగౌడ్

నల్లగొండ,మార్చి31 : రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే పీఆర్సీ, డీఏలను తక్షణమే విడుదల చేయాలని, అదేవిధంగా కులగణన రెమ్యూనరేషన్ ఇవ్వలేదని, కంటి తూడుపుగా గత సంవత్సర ఎస్ఎస్‌సీ స్పాట్ వాల్యూయేషన్ డబ్బులు విడుదల చేస్తున్నారని, అలా కాకుండా పూర్తి స్థాయిలో అందజేయాలని లేని పక్షంలో పదో తరగతి స్పాట్ బహిష్కరిస్తామని పీఆర్టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్ అన్నారు. నల్లగొండతో పాటు పలు ప్రాంతాలోని పాఠశాలలో ఉపాధ్యాయుల ఉద్యోగ విరమణ సన్మానోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మంగళవారం రాత్రి వరకు పీఆర్సీ, డీఏ, ఉపాధ్యాయులకు, పెన్షనర్స్‌కు రావాల్సిన బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏప్రిల్ 1 నుండి ప్రారంభమయ్యే పదో తరగతి స్పాట్ వాల్యూయేషన్ బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. కుల గణన చేసిన సర్వే రెమ్యూనరేషన్స్ సహితం ఇంతవరకు ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నేటికి అమలు చేయకపోవడంతో తీవ్ర మనోవేదనలో ఉన్నారన్నారు. ఆయా కార్యక్రమాల్లో పీఆర్టీయూ జిల్లా మాజీ అధ్యక్షుడు డివిఎస్ ఫణికుమార్, నల్లగొండ ఎంఈఓ కత్తుల అరుందతి, పీఆర్టీయూ నల్లగొండ మండల అధ్యక్ష, కార్యదర్శులు బత్తుల భాస్కర్ గౌడ్, బొడ్డు నాగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గ్రామంలో డయేరియా వ్యాప్తి

### మాంసం దుకాణాల బంద్

విజయవాడ,మార్చి31 :నందిగామ మున్సిపాలిటీ పరిధిలోని చందాపురం గ్రామంలో డయేరియా వ్యాధి ప్రబలుతోంది. పలువురు ఆస్పత్రి పాలయ్యారు. కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని ప్రజలకు అధికారులు సూచించారు.దీంతో ముందు జాగ్రత్తగా మాంసం దుకాణాలను బంద్ పెట్టాలని నిర్ణయించారు. ఈ మేరకు వారంరోజుల పాటు మాంసం విక్రయాలు నిలిచిపోనున్నాయి. మున్సిపాలిటీ పరిధిలోని చందాపురం గ్రామంలో డయేరియా వ్యాధి ప్రబలుతుండటంతో అధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని మాంసం విక్రయాలపై తాత్కాలిక నిషేధం విధించారు. నందిగామ పురపాలక సంఘం పరిధిలోని అన్ని హోటల్స్, చికెన్ షాపులు, కర్రీ పాయింట్లలో మాంసం విక్రయాలపై నిషేధం విధించారు. కోడి, మేక, గొర్రె, చేపల అమ్మకాలను పూర్తిగా నిలిపివేయాలని ఆదేశాలు జారీ చేశారు.ఏప్రిల్ 8 వరకు ఈ నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని మున్సిపాలిటీ అధికారులు స్పష్టం చేశారు. నందిగామలో డయేరియా కారణంగా జ్వరాలు, విరేచనాలతో చాలా మంది ఆస్పత్రిలో చేరారు. మరికొందరికి ఇళ్ల వద్దే చికిత్స అందజేస్తున్నారు వైద్యులు. డయేరియా ప్రబలడంతో అప్రమత్తమైన మున్సిపాలిటీ అధికారులు మాంసం విక్రయాలపై నిషేధం విధించారు.

## కూకట్‌పల్లిలో దారుణ ఘటన

### ఇద్దరు బిడ్డలను చంపి తల్లి ఆత్మహత్య

హైదరాబాద్,మార్చి31 : కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటు చేసుకుంది. కైతలాపూర్ రాఘవేంద్ర కాలనీలో ఓ మహిళ తన ఇద్దరు కుమారులను చంపేసింది. ఆ తరువాత తానూ ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపుతోంది. ఇందుకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఆ మహిళ తన ఇద్దరు పిల్లలు కార్తీక్ (12), కౌశిక్ (10) లతో కలిసి రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటోంది. కుటుంబ తగాదాల కారణంగా భర్త ప్రవీణ్ దూరంగా ఉంటున్నాడు. అయితే, ఇటీవలే అతను రెండో వివాహం చేసుకున్నాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన మహిళ.. తన ఇద్దరు కొడుకులను చంపేసింది. ఆ తరువాత తాను కూడా ఆత్మహత్య చేసుకుంది. దీనిని గమనించిన స్థానికులు.. కూకట్‌పల్లి పీఎస్‌కు సమాచారం అందించారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు.. మృతదేహాలను పరిశీలించి.. పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. తల్లి ఇంతటి దారుణానికి పాల్పడటానికి గల పూర్తి కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. పూర్తి స్థాయి దర్యాప్తు చేస్తున్నారు.

## బెంగుళూరులో యువ టెక్కీ దంపతుల ఆత్మహత్య

### యువకుడిది సిద్దిపేటగా గుర్తింపు

### దర్యాప్తు చేస్తున్న పోలీసులు

బెంగళూరు,మార్చి31(ఆర్ఎన్ఎ): బెంగళూరులో విషాదం జరిగింది. తెలంగాణ సిద్ధిపేటకు చెందిన యువ దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ముందుగా భర్త గదిలో ఆత్మహత్య చేసుకోగా, ఇది తెలిసిన భార్య వెంటనే బిల్డింగ్ పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తెలంగాణలోని సిద్ధిపేట ప్రాంతానికి చెందిన భానుచందర్ రెడ్డి (32), అతడి భార్య బీబీ షాజియా సిరాజ్ (31) ఇద్దరూ కలిసి బెంగళూరులోని కోతనూర్ ఏరియాలోని ఒక అపార్ట్‌మెంట్‌లో ఉంటున్నారు. వీరిద్దరూ వృత్తిపరంగా సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లే. వీరి పెళ్ళై తొమ్మిది సంవత్సరాలు అవుతోంది. మొదట ఇద్దరూ లివ్ ఇన్ రిలేషన్‌లో ఉండి, ఆ తర్వాత కొంతకాలానికి పెళ్లి చేసుకున్నారు. అయితే, పెళ్ళైనప్పటి నుంచి వీరిద్దరి మధ్యా విబేధాలు తలెత్తాయి. దీంతో తరచూ గొడవపడేవారు. ఈ క్రమంలో సోమవారం భానుచందర్ రెడ్డి తన గదిలోపల తలుపు పెట్టుకుని, ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య సాజియా సిరాజ్ ఎంత పిలిచినా లోపలి నుంచి స్పందన రాలేదు. దీంతో ఆమె సెక్యూరిటీతోపాటు చుట్టుపక్కల వాళ్లను పిలిచింది. వారు వచ్చి తలుపు బద్దలుకొట్టి చూసేసరికి భానుచందర్ ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఇది చూసి దిగ్భ్రాంతికి గురైన భార్య సాజియా వెంటనే అదే అపార్ట్‌మెంట్ 17వ అంతస్థు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ఆమె అక్కడికక్కడే మరణించింది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాల్ని స్వాధీనం చేసుకున్నారు. అనుమానాస్పద మృతిగా కేసు దర్యాప్తు జరుపుతున్నారు. వీరి మృతికి వైవాహిక కలహాలతోపాటు భాను చందర్ రెడ్డి అనారోగ్యం కూడా ఒక కారణం అయ్యుండొచ్చని పోలీసులు

ప్రాథమికంగా గుర్తించారు. పూర్తి విచారణ అనంతరం అసలు విషయాలు తెలిసే అవకాశం ఉంది. అధిక ఒత్తిడి, అనారోగ్యం, మానసిక సమస్యలు తదితర కారణాలేమైనా అయ్యుండొచ్చని పోలీసులు భావిస్తున్నారు. పోస్ట్‌మార్టం నివేదిక వస్తే తప్ప ఈ దంపతుల ఆత్మహత్యకు గల కారణాలు తెలియదని పోలీసులు వివరించారు. మరోవైపు మృతుల తల్లిదండ్రులు ఇప్పటికే బెంగళూరు చేరుకున్నారు. వీరి మృతితో ఇరు కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు.

# చంద్రబాబు పట్టుదలతోనే తుంగభద్ర గేట్ల అమరిక

### తుప్పుపట్టిన వాటిస్థానంలో కొత్తవి ఏర్పాటు

### కొత్త గేట్లపై మంత్రి పయ్యావుల వెల్లడి

అమరావతి,మార్చి31 : తుంగభద్ర డ్యామ్ గేట్ కొట్టుకుపోతే కళ్లలో నీళ్లు వచ్చాయని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. డ్యామ్ వద్ద నుంచి మీడియాతో మాట్లాడుతూ.. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్తే.. రైతుల ప్రయోజనాలు కాపాడాలని ఆదేశించారని తెలిపారు. గేట్లు మొత్తం తుప్పుపట్టాయని.. చేత్తో ముట్టుకుంటే విరిగిపోతున్నాయని అన్నారు. రైతుల ప్రయోజనాలు కాపాడటం కోసం కొత్త గేట్లను అమర్చేందుకు గో ఆల్ అవుట్ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుకు వెళ్లాలని సూచించారన్నారు. తుంగభద్ర డ్యామ్ గేట్లు ఉన్నంత పొడవు దేశంలో మరో ప్రాజెక్టుకు లేవన్నారు. ఒక్క సీజన్‌లో రైతుల ప్రయోజనాల కోసం ఇప్పటికే 18 కొత్త గేట్లు అమర్చామని చెప్పారు. భేషజాలకు పోకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు.. కర్ణాటకకు వచ్చి సీఎం సిద్ధరామయ్యతో కాలువ ఆధునీకరణపై చర్చలు జరిపారన్నారు. రైతుల ప్రయోజనాలు శాశ్వతమని.. అందుకే తుంగభద్ర డ్యామ్ గేట్లతో పాటు చైన్‌లను మార్చుతున్నామని చెప్పారు. ఇప్పటికే 18 గేట్లను అమర్చామని.. మొత్తం 33 గేట్లను అమర్చి కాలువ మీద ఉండే రైతులకు నమ్మకం కలిగిస్తామని అన్నారు. అనంతపురం జిల్లా ప్రజల రుణం తీర్చుకోవడానికి అనునిత్యం పని చేస్తామని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన గో ఆల్ అవుట్ స్ఫూర్తితోనే గేట్లను అమర్చగలిగామని మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. తుంగభద్ర రిజర్వాయర్ చరిత్రలో ఇది అద్భుత ఘట్టమని ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు అన్నారు. పాత తుప్పుపట్టిన గేట్ల స్థానంలో కొత్త గేట్లను అమర్చడం అనేది కాస్త కష్ట సాధ్యమైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సారథ్యంలో పూర్తి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో విపక్షం విషపక్షంలా మారిందని.. రాయలసీమ పట్ల చిత్తశుద్ధితో టీడీపీ పనిచేస్తుందని స్పష్టం చేశారు. రాయలసీమకు ఉజ్వల భవిష్యత్తు అందించేందుకు 20 నెలల్లో 8 వేల కోట్ల రూపాయలు రాయలసీమ ప్రాజెక్టులకు ఖర్చు చేశామని కాలవ శ్రీనివాసులు వెల్లడించారు. తుంగభద్ర డ్యామ్‌లో నూతనంగా ఏర్పాటు చేస్తున్న గేట్లను మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు మంగళవారం పరిశీలించారు. తుంగభద్ర డ్యామ్ సైట్ నుంచి సీఎం చంద్రబాబుకు మంత్రి ఫోన్ చేశారు. డ్యాం సైట్ నుంచే కొత్త గేట్లు అమర్చేందుకు జరుగుతున్న పనులను సీఎంకు ఆర్థిక మంత్రి వివరించారు. గేట్ల బిగింపు పక్రియ పూర్తి కావడానికి ఇంకా ఎన్ని రోజుల సమయం పడుతుందని మంత్రి పయ్యావులను సీఎం అడిగారు. ఏప్రిల్ నెలాఖరు నాటికి తుంగభద్ర గేట్ల బిగింపు పనులు పూర్తి కానున్నట్టు మంత్రి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చొరవతో కర్ణాటక ప్రభుత్వం కూడా త్వరితగతిన పనులు చేపట్టిందని సీఎంకు పయ్యావుల కేశవ్ వివరించారు. గేట్ల బిగింపు పనులు పూర్తయితే కర్నూలు, అనంతపురం జిల్లాకు మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి తెలిపారు.

## మార్జిన్ కోసం చికెన్ దుకాణదారుల ఆందోళన

### నేటి నుంచి బంద్ పాటిస్తామని ప్రకటన

హైదరాబాద్,మార్చి31: తెలంగాణలో నేటి నుంచి చికెన్ దుకాణాలు బంద్ కానున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్‌లు పెంచే వరకు నిరవధిక బంద్ పాటిస్తామని చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ హెచ్చరించింది. గతంలో కంటే మార్జిన్ ఇప్పుడు తక్కువగా ఇస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. గతంలో పౌల్ట్రీ వాళ్లు రిటైల్ దుకాణాలకు కిలోకు రూ.26 మార్జిన్ ఇచ్చేవారని, గత ఇరవై ఏళు ్లగా ఇదే మార్జిన్ ఇస్తున్నారని, ఇటీవల ఈ మార్జిన్ రూ.16 కు తగ్గించారని దుకాణ యజమానులు ఆందోళన వ్యక్తంచేశారు.కేజీ చికెన్ మార్జిన్ రూ.30 ఇవ్వాలని ఓనర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. అందుకే మార్జిన్ పెంచే వరకు రేపటి నుంచి నిరవధిక బంద్‌కు పిలుపునిస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుతం చికెన్ విక్రయాలపై వస్తున్న లాభాలు తక్కువగా ఉండటంతో షాపులు నిర్వహించడం కష్టంగా మారినట్లు అసోసియేషన్ నాయకులు చెబుతున్నారు. తక్కువ మార్జిన్ వల్ల వ్యాపారుల జీవనోపాధి సవాల్‌గా మారిందని అంటున్నారు. తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు నిరసన కొనసాగుతుందని తెలిపారు.

## ఆటో సర్వీసులకు గ్యాస్ కొరత

### తక్షణమే సమస్య పరిష్కరించండి

### కేంద్రమంత్రి హరిదీప్ సింగ్ పూరికి ఉత్తమ్ లేఖ

హైదరాబాద్,మార్చి31 : హైదరాబాద్‌లో ఎల్‌పీజీ ఆటోరిక్షాలు ఎదుర్కొంటున్న గ్యాస్ కొరతపై కేంద్ర మంత్రి హరిదీప్ సింగ్ పూరికి రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి లేఖ రాశారు. ఆటో కార్మికుల సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే అదనపు ఎల్‌పీజీ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. గృహ అవసరాల కోసం డొమెస్టిక్ ఎల్‌పీజీ సరఫరా 100 శాతం కొనసాగించాలని కోరారు. కమర్షియల్ ఎల్‌పీజీ పంపిణీపై కేంద్ర మార్గదర్శకాలు అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఆటో ఎల్‌పీజీ రంగం తీవ్రంగా ప్రభావితమైందన్నారు. తెలంగాణలో సుమారు 1 లక్ష ఎల్‌పీజీ ఆటోరిక్షాలు రోడ్లపై నడుస్తున్నాయి. ప్రభుత్వ సంస్థల వాటా కేవలం 20శాతం మాత్రమే ఉంది. ప్రైవేట్ కంపెనీలు 80 శాతం మార్కెట్‌ను ఆక్రమించాయి. రాష్ట్రవ్యాప్తంగా 110 ప్రైవేట్ ఎల్‌పీజీ ఔట్‌లెట్లు ఉన్నాయి. రోజుకు సుమారు 55 మెట్రిక్ టన్నుల ఆటో ఎల్‌పీజీ కొరత ఏర్పడింది. అనేక ప్రైవేట్ ఔట్‌లెట్లు డ్రై అవుట్ పరిస్థితి నెలకొంది. ప్రజా రవాణాలో అంతరాయం, ప్రజల్లో ఆందోళన కొనసాగుతోంది. ప్రైవేట్ కంపెనీలకు ఖాజల నుంచి సరఫరా అంతరాయం ఏర్పడిందని లేఖలో మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వ రంగ ఔట్‌లెట్లలో ఆటో ఎల్‌పీజీ అందుబాటు ఉంచాలని విజ్ఞప్తి చేశార. ప్రైవేట్ కంపెనీలకు తక్షణ సరఫరా కల్పించాలని కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.75, ప్రైవేట్ ఔట్‌లెట్లలో లీటర్‌కు రూ.93 వరకు విక్రయిస్తున్నట్లు మంత్రి ఉత్తమ్ లేఖలో పేర్కొన్నారు. ధరల పెరుగుదలపై నియంత్రణ చర్యలు అవసరమని.. కేంద్రం తక్షణ జోక్యం వల్ల ప్రజా రవాణా సేవలు నిలకడగా కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## మంచిరేవులలో నాగిరెడ్డి కుంట కబ్జా

### రంగంలోకి దిగి ఫెన్సింగ్ వేసిన హైడ్రా

హైదరాబాద్,మార్చి31:భాగ్యనగరంలో ప్రభుత్వ ఆస్తులను కబ్జా చేస్తున్న వారిపై హైడ్రా కొరడా ఝుళిపిస్తోంది. ప్రజల ఫిర్యాదుల మేరకు స్పందిస్తూ, రియల్ ఎస్టేట్ మాఫియా , అక్రమ కట్టడాల నుంచి కీలక ప్రాంతాలను స్వాధీనం చేసుకుంటోంది. రాజేంద్రనగర్ పరిధిలోని మంచిరేవుల నాగిరెడ్డి కుంట చెరువు వద్ద రియల్ ఎస్టేట్ సంస్థలు చేస్తున్న భారీ అక్రమాలను హైడ్రా అడ్డుకుంది. చెరువు ఉనికిని మాయం చేసేందుకు చుట్టూ టిన్ షీట్లు కప్పి లోపల కబ్జా చేసే ప్రయత్నాన్ని అధికారులు భగ్నం చేశారు. అక్రమంగా నిర్మించిన షెడ్లను తొలగించి, చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, ఇది ప్రభుత్వానికి చెందిన చెరువు స్థలం అని తెలియజేస్తూ హైడ్రా బోర్డులను ప్రతిష్టించారు. ట్రాఫిక్ సమస్యలకు ప్రధాన కారణమవుతున్న గండిమైసమ్మ-మియాపూర్ ప్రధాన రహదారిపై హైడ్రా కీలక చర్యలు తీసుకుంది. 150 ఫీట్ల వెడల్పు ఉండాల్సిన ఈ రహదారిని ఆక్రమించి అక్రమంగా నిర్మించిన 10 షాపులను అధికారులు కూల్చివేశారు.

ప్రభాత సూర్య
తెలుగు జాతీయ దిన పత్రిక
బుధవారం
1-4-2026





ఒకప్పుడు కాలర్ అనేది అమెరికన్ డాలర్ కంటే విలువైంది. దానిపై సర్వహక్కులూ మగవాడికే ఉండేవి. కాలర్ ఎగరేస్తూ జెండా ఎగరేసినంత గొప్పగా ఫీల్ అయ్యేవాడు. ఇప్పుడు మహిళల ఫ్యాషన్‌లోనూ కాలర్ ఓ భాగమై కూర్చుంది. డ్రెస్ డిజైనర్లు మెలితిరిగిన కాలర్లతో మ్యాజిక్ చేస్తున్నారు. జువెలరీలోనూ భాగం చేస్తున్నారు. ఊలుతోనో, పూసలతోనో హ్యాండ్‌మేడ్ కాలర్ నెక్లెస్ తయారు చేస్తున్నారు. రంగుల హంగులో అవి నవరత్న హారాలతో పోటీపడతాయి. ధర చౌక. ప్రతి సందర్భానికి ఓ హారం కొనుక్కోవచ్చు. మహా తేలిక. ఎంతసేపు ధరించినా చికాకుగా ఉండదు. జపనీస్ పూసలతోనూ అందుబాటులోకి వస్తున్నాయి. కొంత యాంటిక్ లుక్ కూడా తోడవుతున్నది.

# కాలర్ ఎగరేద్దాం



# అసలు తేయాకు ఎలా పుట్టింది?

తేనీరులో రకరకాల వెరైటీలు ఉన్నట్టే.. తేయాకు పుట్టుక వెనుక కూడా టీ పరిమళమంత గొప్ప కథలు పుట్టెడు ఉన్నాయి. బుద్ధుడి కనురెప్పల వెంట్రుకల నుంచి టీ మొక్క ఆవిర్భవించిందని కొందరి వాదన. వీటికి భిన్నంగా మరో కథ చైనా జానపదుల్లో వినిపిస్తుంది. 'దయ' దేవత కరుణతో తేయాకు మొక్కలు పుట్టాయని వాళ్లు బలంగా చెబుతారు. ఈ కథ చైనాలో బోధిసత్వుడి మూలాలను తెలియజేస్తుంది. ఈ గాథకు ఆయన్ను ప్రత్యక్షసాక్షిగా విశ్వసిస్తారు. చైనాలో ఒకానొక ప్రాంతంలో బోధిసత్వుడి కంచు విగ్రహం ప్రతిష్ఠించి ఉన్న పురాతన ఆలయం ఉండేదట. ఓ నిరుపేద రైతు రోజూ వచ్చి ఆ గుడిని శుభ్రం చేస్తుండేవాడు. అయితే ఒకరోజు ఆకస్మికంగా బోధిసత్వుడి విగ్రహం కదిలిందట. దాన్ని చూడగానే రైతు మోకరిల్లి కండ్లు మూసుకోగా.. దయా దేవి లోగొంతుకతో 'ఈ గుడి వెలుపల నీ భవిష్యత్తుకు తాళం చెవి ఉంది. దాన్ని జాగ్రత్తగా కాపాడుకో' అని చెప్పిందట. దిగ్భ్రాంతి నుంచి తేరుకున్న రైతు గుడి బయట వెతకగా ఓ ఎండిపోయిన పొద కనిపించిందట. దానికి పాదుతీసి, రోజూ నీళ్లు పోస్తూ జాగ్రత్తగా సంరక్షించాడు ఆ రైతు. కొన్నాళ్లకు ఆ పొద చివుళ్లు వేసింది. పచ్చగా కళకళలాడింది. ఆ ఆకులు సేకరించి పానీయంగా తాగితే ఎక్కడ లేని ఉత్సాహం వచ్చిందట. ఆ చెట్టు నుంచే చైనాలో తేయాకు మొక్కలు అంతటా విస్తరించాయని కొందరి నమ్మకం. అలా బోధిసత్వుడి ఆలయ ఆవరణలో తేయాకు ఉనికిలోకి వచ్చింది. ఆ దయ గల దేవత సెలవిచ్చినట్టు కొన్ని పరిస్థితుల్లో ఏమీ పాలుపోకుండా బుర్ర బద్దలవుతున్న వేళ.. చిక్కటి టీ తాగితే చాలు! తేనీటి తాళం చెవి ఆలోచనల గవాక్షం తెరిచి.. మస్తిష్కాన్ని తట్టిలేపుతుంది.

# త్రీడీ రింగ్స్







కళ్ల ముందు త్రీడీ ప్రపంచం కనిపించడం, వర్చువల్‌గా త్రీడీ లోకాన్ని చూడటం, వస్తువుల్ని త్రీడీ ప్రింటింగ్‌లో సృష్టించడమే కాదు%ౌా% ఇప్పుడు ఉంగరాలూ త్రీడీ తరహాలో రూపుదిద్దుకుంటున్నాయి. అంగుళీకాల్లో అమరే ఏనుగులూ, చిలుకలూ, నెమళ్లను ఏకంగా త్రీడీ బొమ్మలా పైకి వచ్చేలా తీర్చిదిద్దుతున్నారు డిజైనర్లు.'త్రీడీ ఫింగర్ రింగ్స్' ఇప్పుడు ఉంగరానికి కొత్త సింగారం! రోజు వారీ ఆభరణాల్లో అగ్రస్థానం అంగుళీకానిదే. పెద్దగా నగలని ఇష్టపడని వాళ్లు కూడా ఉంగరాన్ని గారం చేస్తారు. నాజూగ్గానైనా సరే ఆ నగను అభిమానంగా ధరిస్తారు. ఇక, ఇప్పుడు స్టేట్‌మెంట్ రింగ్‌ల కాలం నడుస్తున్నది. ప్రత్యేకసందర్భాల కోసం, విభిన్నమైన దుస్తుల మీదకి ధరించే ఉంగరాలు పెద్ద సైజులో, రంగులూ, రాళ్లతో చూడగానే ఆకట్టుకునేలా కనిపిస్తాయి. పట్టు చీరల మీదికైనా, వన్‌పీస్‌ల పైకైనా స్టేట్‌మెంట్ రింగ్ డిఫరెంట్ లుక్ ఇస్తుంది. అందుకే ఇవి అన్ని వయసుల వాళ్లనూ కట్టిపడేస్తున్నాయి. వాటిలో విభిన్నంగా, ఇప్పుడు త్రీడీ ఫింగర్ రింగ్స్ అబ్బుర పరుస్తున్నాయి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.